@vaartanews @mvnewstv
మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
గురువారం
01 అక్టోబర్ 2026
సూర్యాపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
www.mivaartanews.com
TGBIL/25/A0512
సంపుటి : 02
సంచిక :89
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

## రబీ పంటల కనీస మద్దతు ధరలు పెంపు

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- మద్దతు ధర పెంచాక రూ.2,610కు చేరిన క్వింటా గోధుమలు
- ఢిల్లీలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు
- ఢిల్లీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఏఐ సాయం తీసుకుంటామన్న అశ్వినీ వైష్ణవ్



## రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

- భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక
- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి






## ప్రపంచ శాంతిపైనా ఫోకస్!

- ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ
- వాణిజ్యం నుంచి రక్షణ వరకు కీలక అంశాలపై చర్చ
- ఫోన్‌లో మాట్లాడుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై సమీక్ష
- అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ శాంతి భద్రతలపైనా చర్చలు!



## నిరాశ మిగిల్చిన 'నైరుతి'

- కురవని వానలు, నిండని జలాశయాలు
- ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించాయి
- రాష్ట్రంలో కేవలం 601.8 మి.మీ. మాత్రమే వర్షాలు కురిశాయి
- లోటు వర్షపాతం కారణంగా గోదావరి, కృష్ణా బేసిన్‌లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి.

హైదరాబాద్

రాష్ట్రంలో ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు నిరాశనే మిగిల్చాయి. ఈ ఏడాది ఆలస్యంగా జూన్? పదో తేదీ తర్వాత రాష్ట్రంలోకి ప్రవేశించాయి. కానీ ఎల్‌నినో ప్రభావంతో మేఘాలు తేలిపోయాయి. తెలంగాణలో సాధారణ వర్షపాతం 728.3 మి.మీ. కాగా కేవలం 601.8 మి.మీ. మాత్రమే కురిసింది. దీంతో సుమారు 17% లోటు వర్షపాతం నమోదైంది. కీలకమైన - మిగతా10లో

# సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం



- ఇదే మన ప్రతిజ్ఞ : రేవంత్ రెడ్డి
- సిరిసిల్లలో కేటీఆర్ గడ్డపై అడుగుపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హవా ప్రదర్శించారు
- భారీ ఎత్తున పాదయాత్రతో ర్యాలీగా వెళ్లి బహిరంగ సభలో గులాబీ నేతలపై విమర్శల బాణాలు కురిపించారు.
- మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా సాయం చేయలేదు
- ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం మీ గురించి ఆలోచన చేసిందా?

హైదరాబాద్

ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లలో రేవంత్ రెడ్డి పర్యటన ఉత్సాహంగా సాగింది. కేటీఆర్ అడ్డాలో తమ బలాన్ని నిరూపించేలా కీలక నేతలు, శ్రేణులు, నేతన్నలతో సీఎం మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లక్ష్యంగా కొంతకాలంగా పదునైన ఆరోపణలు చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి ఇవాళ తన విమర్శలు పదును మరింత పెంచారు. సిరిసిల్ల వాసులకు జరిగిన అన్యాయం, బీఆర్?ఎస్ పాలనతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ జోరుగా విమర్శలు ఎక్కుపెట్టారు. బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, స్థానికులు, జిల్లా వాసులతో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని మనసులో మాట వెల్లడించారు. సిరిసిల్ల చేనేత కష్టాలు, కాళేశ్వరం ముంపు సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి ప్రసంగం సాగింది. 2009 నుంచి కేటీఆర్‌ను సిరిసిల్ల ప్రజలు గెలిపించారని, అయినా ఆయన నేతన్నల ఆత్మహత్యలను ఆయన ఎందుకు ఆపలేకపోయారని, గల్ఫ్‌కు వలసపోతున్న కార్మికులను ఎందుకు ఆపలేకపోయారని నిలదీశారు. మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా - మిగతా10లో



## ఎన్నికల సంఘం పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'

- అభిజిత్ దిప్కే పిలుపు
- జైల్ భరో ఆందోళన్ నిరసన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని దీప్కే విజ్ఞప్తి
- అక్టోబర్ 4న తాక్రే సోదరుల భారీ మార్చ్

# ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులే

- సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే
- మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని
- కరీంనగర్ సమీకృత కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.
- ప్రభుత్వ ఉద్యోగులే సేవలందిస్తున్నారు
- ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడు పేరు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగుల వల్లే
- సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పని చేయట్లేదంటారు



కరీంనగర్

పేదల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కార్యాలయం ఉపయోగపడాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఉద్యోగులే ప్రభుత్వ ప్రతినిధులని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సహాయం కోసం వచ్చిన వాళ్లను మన కుటుంబసభ్యుల్లా చూడాలని కోరారు. కరీంనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. కరీంనగర్ సమీకృత కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. కరీంనగర్ కలెక్టరేట్ నూతన భవన - మిగతా10లో




## ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం

- దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు
- అక్టోబర్2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' యాత్ర
- సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్
- ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసిన ఇండీ కూటమి
- అక్టోబర్ 6న ఈసీ కార్యాలయం వరకు విపక్ష ఎంపీల ప్రదర్శన
- సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసిన కూటమి

# నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

- ప్రధానాంశం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సహా, పాలిటెక్నిక్‌లు, రాజీవ్ యువవికాసం, మెట్రో ప్రాజెక్టు అంశాలు చర్చకు రానున్నట్లు సమాచారం.
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు



హైదరాబాద్

తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం(అక్టోబర్ 1న) సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏల మంజూరుతో పాటు మరికొన్ని కీలక అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. ఉద్యోగులు, పెన్షనర్లకు మొదటి డీఏ 3.64 శాతం, రెండో డీఏ 2.74 శాతం మంజూరు చేసేందుకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనుంది. డిసెంబరు నెలలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై కేబినెట్ చర్చించనున్నట్టు తెలుస్తోంది. ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకం విధివిధానాలపై చర్చించే అవకాశం ఉంది. కుటుంబ - మిగతా10లో

# సంపాదకీయం

## దేవుళ్లకు పార్టీల తిప్పలు

మన దేశ రాజకీయాలలో మతం.. దేవుళ్ళు.. విశ్వాసాలు ముడిపడి ఉండడం కొత్త కాదు. ఆ రాజకీయపరటం ఇప్పుడు మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. ఒకవైపు బిజెపి రాజకీయాలలో జైశ్రీరామ్ అనే నినాదాన్ని తరచూ వినిపిస్తూ ఉంటుంది. రాముడి చుట్టూ ఏర్పడిన పొలిటికల్ నేరేటివ్ ను డెవలప్ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ దాన్ని బద్దలు కొట్టే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ వైపు నుంచి హర హర మహాదేవ్ అనే నినాదాన్ని ముందుకు తెచ్చింది. ఈ చర్చకు తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింతగా ఆజ్యం పోశాయి. ఢిల్లీ నగరంలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. శివుడిని పేదల దేవుడు అని కొనియాడారు. రాముడిని ధనికుల దేవుడు అని అర్థం వచ్చేలాగా వ్యాఖ్యలు చేశారు. బిజెపి జై శ్రీరాం అనే నినాదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఇదే సమయంలో హర హర మహాదేవ్ అనే నినాదాన్ని ఎందుకు చెప్పరని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శివుడు.. రాముడు ఇద్దరూ తమ దేవుళ్ళని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ.. శివుడిని పేదల దేవుడిగా.. రాముడిని ధనికుల దేవుడిగా ఆయన చెప్పడం చర్చకు దారితీస్తోంది. రేవంత్ వ్యాఖ్యలను చూస్తే దేవుళ్ళపై చేసినట్టుగా మాత్రమే లేదు. రాజకీయ నేపథ్యంతో కూడి ఉన్న మాటలుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. ఆయన మాట్లాడిన మాటల్లో బిజెపి రాజకీయ నినాదాలు కనిపించాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు కనిపించాయి. సంపన్న వర్గాలతో బిజెపికి ఉన్న అనుబంధాన్ని ఆయన ఒక్కొక్కటిగా వివరించడం రాజకీయంగా సంచలనం కలిగించింది. ఒక వైపు బిజెపి జై శ్రీరామ్ అనే నినాదాన్ని తమ రాజకీయ ప్రతీకగా చూపిస్తోంది. కానీ ఈ విషయాన్ని పదేపదే రాజకీయ అంశంగా రేవంత్ ప్రస్తావించడం ఇక్కడ గమనార్హం. హిందూత్వ రాజకీయాల్లో విభజన తీసుకు రావడానికి కాంగ్రెస్ పార్టీ శివుడు, రాముడు అనే ఫార్ములాను గట్టిగానే ప్రయోగిస్తోంది. తాజాగా రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చర్చల్లో నిర్మోహమాటంగా ఈ విభజన ప్రచారంచేశారు. భారతీయ జనతా పార్టీ హిందూత్వ అజెండా, ముఖ్యంగా రాముడి పేరుతో సాధిస్తున్న రాజకీయ ఆధిక్యానికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ సరికొత్త నరేటివ్‌ను తెరపైకి తెస్తోంది. శివుడు పేదల దేవుడని, రాముడు ధనికులు లేదా అధికార వర్గాల దేవుడని విభజించి మాట్లాడటం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటి నేతలు జాతీయ వేదికలపై దీనికి ప్రచారం కల్పించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వాదన వెనుక కాంగ్రెస్ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీ సమగ్ర హిందూత్వ ఓటు బ్యాంకును ఏకపక్షంగా ఢీకొట్టడం అసాధ్యమని భావిస్తున్న తరుణంలో, హిందూ విశ్వాసాల అంతర్గతంలోనే ఒక వర్గ పోరాటాన్ని రగిలించే ప్రయత్నమిది. సామాజిక న్యాయం, బడుగు-బలహీన వర్గాల ప్రాతినిధ్యం అనే వామపక్ష, సోషలిస్టు సూత్రాలను నేరుగా దేవుళ్లకు ఆపాదించడం ద్వారా శైవ-వైష్ణవ చీలికను తీసుకురావాలని కాంగ్రెస్ భావిస్తోంది. తద్వారా రాముడి చుట్టూ బీజేపీ నిర్మించిన రాజకీయ కోటను, శివుడిని సామాన్యుడి ప్రతినిధి గా చూపిస్తూ కూల్చవచ్చనేది ఆ పార్టీ వ్యూహకర్తల ఆలోచన. భారతీయ సనాతన సంస్కృతిలో హరిహరుల మధ్య ఎలాంటి భేదం లేదన్నది శతాబ్దాలుగా ప్రజల నమ్మకం. శివాయ విష్ణు రూపాయ.. శివ రూపాయ విష్ణవే అనే ఆధ్యాత్మిక సత్యాన్ని రాజకీయ మైలేజీ కోసం విచ్ఛిన్నం చేయడం సమాజంలో లేని విభజనలను సృష్టించడమే అవుతుంది. రాముడిని కేవలం ఒక వర్గానికో లేదా ధనికులకో పరిమితం చేయడం పురాణాలను, చరిత్రను వక్రీకరించడమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. శబరి ఎంగిలి పండ్లను ఆరగించిన రాముడు, గుహుడిని సోదరుడిగా కౌగిలించుకున్న రాముడు ఎన్నడూ రాజసానికి మాత్రమే ప్రతీక కాదు. అదే సమయంలో, శివుడికి పేదరికాన్ని ఆపాదించడం కూడా హిందూ తాత్వికతను సంకుచితం చేయడమే. శివుడు సకల చరాచర సృష్టికి అధిపతి అయిన పరమేశ్వరుడు; ఆయన నిరాడంబరత అనేది త్యాగం, లయకారక లక్షణానికి చిహ్నమే తప్ప సామాజిక దారిద్ర్యానికి సంకేతం కాదు. రాజకీయ లబ్ధి కోసం భక్తుల హృదయాల్లో కొలువైన దైవాలను ధనిక-పేద వర్గాలుగా విభజించడం అనేది భారతీయ జీవన విధానంపై తీవ్రమైన అవగాహనా రాహిత్యాన్ని ప్రదర్శించడమే అవుతుంది. బీజేపీ హిందూత్వ రాజకీయాలను ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ తీసుకుంటున్న ఈ 'సాఫ్ట్-హిందూత్వ ప్లస్ క్లాస్ వార్' వ్యూహం ఆ పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలవడానికి ప్రజా సమస్యలు, నిరుద్యోగం, పాలనా వైఫల్యాలు వంటి అంశాలపై పోరాడటం ప్రజాస్వామ్య లక్షణం. రాముడిని రాజకుమానికి చెందిన దేవుడిగా మాత్రమే చూడటం వల్లే రేవంత్ అలాంటి వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. రామాయణంలో రాముడి జీవితంలో రాజులు.. రుషులు మాత్రమే కాదు.. గిరిజనులు.. సామాన్యులు.. వనవాసులు.. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు. శబరి.. గుహుడు.. ఇలాంటివారు రాముడు జీవితంలో ఉన్నారు. రాముడు జీవితంలో సామాజిక హోదా కంటే భక్తి.. అనుబంధం.. ధర్మం అంటే అంశాలు ఎక్కువ కనిపిస్తూ ఉంటాయి. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యను కేవలం రాజకీయపరంగానే చూడాల్సి ఉంటుంది. మొత్తం రామాయణ సంప్రదాయాన్ని వివరించే సమగ్ర నిర్వచనం అసలు కాదు. శివుడిది నిరాడంబరమైన రూపం. భస్మాన్ని ధరిస్తాడు. కైలాసంలో నివాసం ఉంటాడు. భూత గణాలతో అనుబంధాన్ని కొనసాగిస్తాడు. శివుడిని సామాన్యులకు దగ్గరగా చూపించే భక్తి సంప్రదాయాలు అనేకం ఉన్నాయి. అందువల్లే శివుడిని సామాన్య దేవుడిగా రేవంత్ రెడ్డి చెప్పి ఉంటారు. కానీ శివుడిని కేవలం పేదలకు మాత్రమే చెందిన దేవుడిగా చెప్పడం కూడా హిందూ తత్వంలోని విస్తృతమైన శివ స్వరూపాన్ని పరిమితం చేసినట్టు అవుతుంది.. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ కోణంలోనే కనిపిస్తున్నాయి. కానీ హరిహరుల మధ్య గీత గీసే స్థాయి ఆయనకు లేదు. ఆయన అలాంటి వ్యాఖ్యలు చేసినంత మాత్రాన రాముడిని ధనవంతులు మాత్రమే కొలవరు. శివుడిని పేదలు మాత్రమే పూజించరు.

# అలసత్వంపై 'సుప్రీం' కొరడా



నలుగురు గుమిగూడి నిరసనకు దిగితే అతిగా స్పందించటం అలవాటైన ఢిల్లీ పోలీసులకు ఇటీవల అక్కడ వరసగా చోటుచేసుకున్న లైంగిక నేరాల గురించి పట్టింపు లేనట్టు కనబడుతోంది. మొన్న ఆగస్టులో గ్రేటర్ నోయిడా నుంచి కశ్మీరీ గేటువరకూ 47 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన బస్సులో ఒక మైనర్ బాలికపై దుండగులు అత్యాచారానికి ఒడిగట్టారు. వారంరోజుల క్రితం ఆగ్నేయ ఢిల్లీలోని ఆస్తా కుంజ్ పార్క్ దగ్గర మరో మైనర్ బాలికపై ముగ్గురు లైంగిక నేరానికి పాల్పడి హత్యచేశారు. దానికి సమీపంలోని లేడీ శ్రీరాం కాలేజీ విద్యార్థినులైతే తమకు లైంగిక వేధింపులు నిత్యకృత్యమయ్యాయనీ, ఫిర్యాదులు చేసినా ఫలితం ఉండటం లేదనీ చెబుతున్నారు. ఢిల్లీ--ఎన్‌సీఆర్ పరిధిలో ఈనెల మొదటివారం మొదలుకొని ఇప్పటివరకూ డజను వరకూ లైంగిక నేరాలు వెలుగులోకొచ్చాయని మీడియా కథనాలు చెబుతున్నాయి.

అందుకే సోమవారం సర్వోన్నత న్యాయస్థానం పోలీసులపైనా, అధికార యంత్రాంగంపైనా ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇవన్నీ 2012 నాటి నిర్భయ ఉదంతాన్ని గుర్తుకు తెస్తున్నాయని వ్యాఖ్యానించించటంతోపాటు శాంతిభద్రతల్ని మెరుగుపరచడానికి నాలుగు సూచనలు చేసింది. వీటిని వచ్చేనెల 5 లోగా అమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. డీఎస్పీ ర్యాంకుకు తక్కువకాని అధికారులతో జిల్లాలవారీగా ఎక్కడెక్కడ ప్రమాదకర ప్రాంతాలున్నాయో గుర్తించాలన్నది అందులో మొదటి సూచన. అక్కడి పార్కులు, విద్యాసంస్థలు, శివారు ప్రాంతాలు వగైరాలను ఇందుకోసం కూలంకషంగా పరిశీలించాలని తెలిపింది. అలాగే ఇలాంటి ప్రాంతాల్లో రోజంతా గస్తీ ఉండేలా చూడాలని కోరింది. నిఘా కెమెరాల పనితీరు ఎలావుందో తరచు తనిఖీలుచేసి, అవసరమైన మరమ్మత్తులు చేయించాలని, చీకటి ప్రాంతాలు ఎక్కడా ఉండటానికి వీల్లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. వాహనాల కిటికీలకు నల్లటి తెరలు, ఫిల్ములు లేకుండా చూడాలని ఆదేశించింది.

నిజానికి వీటిల్లో కొన్ని నిర్భయ ఉదంతం తర్వాత ఏర్పాటైన జస్టిస్ జేఎస్ వర్మ కమిషన్ సిఫార్సుల్లో కూడా ఉన్నాయి. 2012లో నిర్భయ ఉదంతం తర్వాత దేశ వ్యాప్తంగా పెల్లుబికిన నిరసనలతో యూపీఏ ఆధ్వర్యంలోని కేంద్రం వెంటనే స్పందించి ఈ కమిషన్ ఏర్పాటుచేసింది. అది నివేదిక ఇవ్వడానికిముందే ఉరిశిక్షతోసహా కఠిన శిక్షలకు ఆస్కారం కల్పించే నిర్భయ ఆర్డినెన్స్ కూడా తెచ్చింది. అప్పట్లోనే ఆ ఆర్డినెన్స్ పైనా, దాని స్థానంలో వచ్చిన చట్టంపైనా మానవహక్కుల సంఘాలు, మహిళా సంఘాలూ పెదవి విరిచాయి. కేవలం కఠిన శిక్షలు నిర్దేశించినంత మాత్రాన నేరాలు ఆగబోవనీ, వెంటవెంటనే స్పందించే యంత్రాంగం, పకడ్బందీ దర్యాప్తు, న్యాయ స్థానాల్లో వేగంగా విచారణ, శిక్షలు ఉంటేనే నేరం చేయాలంటే భయపడే పరిస్థితులుంటాయనీ ఆ సంఘాలు తెలిపాయి. ఇటీవల ఐపీసీ బదులుగా తీసుకొచ్చిన భారతీయ న్యాయసంహితలో అత్యాచార నేరానికి విధించే శిక్షను ఏడేళ్లనుంచి పదేళ్లకు పెంచారు కూడా. దాదాపు పదిహేనేళ్లు గడిచాక చూస్తే పరిస్థితి మొదటికొచ్చింది. కళాశాల విద్యార్థినులు ఫిర్యాదులు చేస్తున్నా పోలీసులకు తీరిక లేకపోయింది. కనీసం ఆ ప్రాంతంలో గస్తీ పెంచాలన్న ఆలోచన కూడా రాలేదు. దాని పర్యవసానంగానే బాలిక బలైపోయింది.

మహిళలపై సమాజంలో శతాబ్దాలుగా పేరుకుపోయిన భావనలు, జెండర్ వివక్ష, బాధ్యతాయుత స్థానాల్లో ఉండేవారి వ్యవహారశైలి, ప్రభుత్వాల అలసత్వమూ ఇలాంటి నేరాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నాయని జస్టిస్ జేఎస్ వర్మ కమిషన్ చేసిన వ్యాఖ్య గమనించదగ్గది. ఉదంతం జరిగినప్పుడల్లా బాధితుల్నే తప్పుబట్టే సంస్కృతి దేశంలో ఇంకా పోలేదు. వాస్తవానికి నిర్భయ ఉదంతం తర్వాత వెనువెంటనే చర్యలుంటాయన్న భరోసాతో ఫిర్యాదులు చేసేవారి సంఖ్య పెరిగింది. కానీ ఎప్పట్లానే అలసత్వమూ, ఫిర్యాదు ఇచ్చినవారినే తప్పుబట్టే ధోరణి గమనించాక చాలామంది వెనక్కి తగ్గటం మొదలైంది. అసలు నమోదైన కేసుల దర్యాప్తులో పోలీసులు నిరాసక్తత సమస్యను మరింత పెంచుతోంది. నిరుడు వెలువడిన గణాంకాల ప్రకారం ఢిల్లీ పరిధిలో రోజుకు అయిదు అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. పరిస్థితి మరింత జటిలం కాకముందే పోలీసులు మేల్కొనాలి. సుప్రీంకోర్టు సూచనలను తక్షణమే అమల్లోకి తీసుకురావాలి.

# వివాదాల్లో ఎన్నికల సంఘం

ఎన్నికల సంఘం ఇప్పుడు ఓ తుపాన్‌లో చిక్కుకున్నది. అది పూర్తిగా స్వయంకృతమేనని చెప్పాలి. స్వతంత్ర సంస్థగా కొనసాగుతూ, రాజకీయ పార్టీల మధ్య నిఖార్సయిన నిష్పాక్షికతతో వ్యవహరించాల్సిన సంస్థ ఇప్పుడు తన విశ్వసనీయత అనుమానాల సాలెగూడులో చిక్కుకోగా గిలగిలలాడుతున్నది. ఇందుకు ఈసీదే పూర్తి బాధ్యత. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) పేరిట లక్షల ఓట్ల తొలగింపు, చట్టబద్ధత లేకుండా కొత్త ఓటర్ల ఫారాల్లో మార్పులు చేయడం, ఉన్నతాధికారుల మధ్య సమన్వయం లోపించడంతో మొత్తం మీద కమిషన్ పనితీరు మసకబారింది. పాలకపక్షంతో మిలాఖత్ లేకుండా ఇవన్నీ జరుగవనే అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్లిపోయింది. పరిస్థితులను పైపైన గమనించినా ఇందులో నిజం లేకపోలేదని అర్థమవుతుంది. అబద్ధాల మీద అబద్ధాలు పేరుకుపోతుండటమే అందుకు కారణం. వివాదాస్పద నిర్ణయాలు ప్రధాన ఎనికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా తీసుకున్నవేనని, మిగతా ఇద్దరు కమిషనర్లు గత పది మాసాల కాలంలో 14 సార్లు రకరకాల రీతుల్లో అభ్యంతరాలు నమోదు చేసినట్టు వార్తలు గుప్పుమనడంతో దేశం నివ్వెరపోయింది. ఈ తగాదాపై చివరకు వారు కేంద్ర క్యాబినెట్ సెక్రటరీకి ఫిర్యాదు చేయాల్సి రావడం ఆలోచించాల్సిన విషయమే.

'భిన్నాభిప్రాయాలు' వ్యక్తమైనప్పటికీ అంతిమంగా 'ఏకాభిప్రాయం' ద్వారానే నిర్ణయాలు జరిగినట్టు కమిషన్ సంజాయిషీ ఇచ్చుకోవడం హాస్యాస్పదం. ఈ సమర్థన సీఈసీ పాత్రపై సందేహాలను బలపర్చిందే తప్ప తగ్గించలేకపోయింది.



ఇంతకూ ఈసీల మధ్య భిన్నాభిప్రాయాలు ఎందుకు వచ్చాయి? అందులో కీలకమైంది ఫామ్ 6కు సంబంధించిన డిక్లరేషన్ ముఖ్యమైనది. ఓటర్లుగా నమోదు చేసుకునేవారు తాముగానీ, తమ తల్లిదండ్రులు గానీ చివరిసారి జరిగిన సర్ ప్రక్రియలో నమోదై ఉన్నట్టుగా డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన అందులో చేర్చారు. ఈ మార్పునే కమిషనర్లలో ఒకరైన సుఖ్‌బీర్‌సింగ్ సంధూ అనధికారికమూ, చట్టవిరుద్ధమూ అని పేర్కొన్నట్టు మీడియా రాసింది. అయితే దీనిపై వివాదం చెలరేగిన నేపథ్యంలో కమిషన్ ఓ ఖండన లేదా వివరణ లాంటిది వెలువరిస్తూ, సుప్రీంకోర్టు సదరు మార్పును సమర్థించినట్టు చెప్పుకొచ్చింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆమోదించిన డిక్లరేషన్, ప్రస్తుతం కమిషన్ పంపిణీ చేస్తున్న డిక్లరేషన్ రెండూ ఒకటి కాకపోవడం గమనార్హం. కమిషన్ ఎంతో కష్టపడి సమర్పించుకున్న సమర్థన కూడా ఉత్తుత్తిదే అని తేలిపోయింది.

ఒకప్పుడు ఉన్నదో లేదో అన్నట్టుగా ఎన్నికల సంఘం తన పని తాను చేసుకుపోయేది. ఆరోపణలు అసలే రాలేదని చెప్పడం కాదుగానీ, వివాదాలు ఈ స్థాయిలో ముసరడం అసాధారణ పరిణామమే. కాంగ్రెస్ ఏకచ్ఛత్రాధిపత్యానికి గండిపడి సంకీర్ణ రాజకీయాల యుగం మొదలైన తర్వాత కమిషన్ పాత్రకు ప్రాముఖ్యం ఏర్పడింది. ఆ నేపథ్యంలోనే సీఈసీగా టీఎన్ శేషన్ చుక్కలు చూపించారు. సర్కస్‌లో రింగ్ మాస్టర్ సింహాలను ఆడించినట్టుగా శేషన్ పార్టీలను కట్టడి చేసేవారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి అంటే ఏందో చాటిచెప్పి చరిత్రకెక్కారాయన. కానీ ప్రస్తుతం 'ఆకాశంబందుండి శంబుని శిరంబందుండి' అన్నట్టుగా కమిషన్ ప్రతిష్ట మంటగలిసి బజారుకెక్కింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరుపొందిన భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ అబద్ధాలు, ఆపై బుకాయింపులు, దబాయింపుల స్థాయికి పడిపోయింది. నిష్పాక్షికతకు, నిజమైన తటస్థతకు పేరొందిన ఎన్నికల సంఘం పాలకపక్షం బంటులా, ఏజెంటులా మారిందని విపక్షం ఆరోపిస్తున్నది. అందుకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అరెస్టుకు డిమాండ్ చేస్తున్నది. ఆయన అభిశంసనకు, తొలగింపునకు ఒత్తిడి అంతకంతకూ పెరుగుతున్నది. సీఈసీకి అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ నిబంధనలు తెచ్చిన బీజేపీ సర్కార్, అందుకు ఏ మేరకు

# శివ కేశవా.. ఏందీ పిచ్చి రాజకీయం!

మీకు తెలుసా? భక్తికి కూడా ఆస్తి పరిమితులు ఉంటాయట. దేవుళ్లలో ధనికులు, పేదలు ఉంటారట. ఇకపై మీరు పూజించే దేవుడిని బట్టి మీ ఆదాయ వర్గీకరణ ఈజీగా చేయవచ్చు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్లకు ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వడం చాలా తేలికైపోతుంది. మీరు రాముడిని పూజించారనుకోండి.. మీరు డబ్బున్నోళ్ల కింద లెక్క. శివుడిని పూజించారనుకోండి.. అటోమేటిక్‌గా ఈడబ్ల్యూఎస్ కోటాలోకి వచ్చేస్తారన్నమాట. ఈ మాట అంటున్నది ఎవరో కాదు... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాముడు డబ్బున్నోళ్ల దేవుడంట. శివుడు పేదల దేవుడంట. రాముడు ఉత్తరాది దేవుడంట, శివుడు దక్షిణాది దేవుడంట.. దేవుళ్లకు సంబంధించి ఇదేం విభజననో అర్థం కాదు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వయంగా నెత్తిన ముత్యాల తలంబ్రాలు పెట్టుకుని వెళ్లి, సాష్టాంగ ప్రణామం చేసి సమర్పణ చేసుకున్న దేవుడు ఎవరు? రాముడే కదా..! గోదావరి తీరంలో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. ఉన్న సీతారాములకు ఆలయం కట్టడానికి డబ్బులు ఇచ్చిన వాళ్లు అంతా ఎవరు? ఆ గోదావరి తీరంలో ఉండే పేద ప్రజలు కాదా? భద్రాచలం ఏజెన్సీలో ఇప్పటికీ ఉండే ప్రజలు ఎవరు? అక్కడ రామస్వామిని కనుక్కొన్న దమ్మక్క కోయ మహిళ. అక్కడ ఉండే ప్రజల్లో అత్యధికులు కోయలు, కొండ్రెడ్డులు, బంజారాలు.. వాళ్లందరూ కలిసి నిర్మించుకున్న దేవాలయం అది. స్థానిక గిరిజన సంప్రదాయాలతో ముడిపడిన దేవుడు భద్రాచల రాముడు. అలాంటి రామచంద్రుడు ధనికుల దేవుడు ఎలా అవుతాడు? ఆ ఆలయాన్ని నిర్మించినందుకు పన్నెండేండ్లు చెరసాలలో మగ్గి సర్వస్వం ధారపోసిన భక్త రామదాసు త్యాగం ఇప్పుడు ఏమైపోయినట్టు? భద్రాద్రి కోదండరాముడి అస్తిత్వం, రామదాసు కీర్తనల వైభవం ఏమైపోయినట్టు? ఇప్పుడు ఆలయ అభివృద్ధికోసం అంటూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నామని చెప్తున్నారే.. దేనికోసం పెడుతున్నట్టు? ముఖ్యమంత్రి ఇవన్నీ మర్చిపోయినట్టున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఎన్ని రామాలయాలు ఉన్నాయో ఒకసారి దేవాదాయ శాఖను అడిగి తెలుసుకుంటే మంచిది. కుతుబ్ షాహీ రాజు తానీషా స్వయంగా స్థాపించిన తలంబ్రాల సమర్పణ సంప్రదాయాన్ని ఇవాళ్టికీ ప్రభుత్వాలు నేటికీ పాటిస్తున్నాయంటే.. దానికి కారణం భద్రాద్రి రాముడు తెలంగాణ సాంస్కృతిక జీవన వైభవానికి నిలువెత్తు ప్రతీక. అక్కడి స్థానిక కథనమే చెప్తున్నదేందంటే.. రాములవారి పర్ణశాలే ఇక్కడ ఉన్నదని. ఇక్కడి గోదావరి తీరంలోనే సీతారాములు పదేండ్లకు పైగా జీవించారని, ఇక్కడే సీతాపహరణం జరిగిందని.. ఇంత గొప్పగా సీతారాముల వనవాస కథనాలతో అనుసంధానం అయిన గొప్ప క్షేత్ర సంస్కృతిని దెబ్బ తీసేవిధంగా రాముడిని ఉత్తరాది వాడంటూ చిన్న చేయడం అంటే ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని చిన్నచేయడమే అవుతుంది. తెలంగాణలో శివకేశవ ఆలయాలు లేని ఊరు ఒక్కటంటే ఒక్కటైనా చూపగలరా? భద్రాచలంలో, ఇల్లందకుంటలో, అమ్మపల్లిలో, రాచకొండలో, ధర్మపురిలో, డిచ్‌పల్లిలో రాముడి ప్రముఖ ఆలయాలు ఉన్నాయి. ఇక తెలంగాణ గ్రామ గ్రామాన సీతారామ, కోదండరామ, రామచంద్రస్వామి దేవాలయాలు చాలా ఉన్నాయి. మరి రాముడు ఉత్తర భారత దేవుడు ఎలా అవుతాడు? రామ సంస్కృతి ఉత్తర భారత సంస్కృతి ఎలా అవుతుంది? అసలు శివకేశవ భేదం సృష్టించడం ద్వారా ముఖ్యమంత్రి సమాజాన్ని ఏం చేద్దామనుకుంటున్నారో తెలియడంలేదు. భద్రాచలంలోనే భద్రాద్రికి అనుబంధంగా ఉన్న రంగనాయకుల గుట్టపై రామలింగేశ్వరస్వామి ఆలయం ఉన్నది. ఇల్లందకుంటలో త్రికూట నిర్మాణంలో శివలింగం ఉంటుంది. శిర్సనగండ్లలో రామాలయం, రామలింగేశ్వరుడు కలిసి ఉంటారు. బ్రాహ్మణ కొత్తపల్లిలో రాణి రుద్రమదేవి నిర్మించిన పట్టాభి సీతారామస్వామి ఆలయంలో అత్యంత పురాతనమైన శివ సన్నిధి ఉన్నది. తెలంగాణే కాదు.. మన ఆరాధన సంప్రదాయంలో శివ, కేశవ ఆరాధనలు పరస్పర విరోధాలు కావు. ఒకే క్షేత్ర సంప్రదాయంలో కలిసి ఉండేవి. రాముడు చెప్తేనే పోతన భాగవతాన్ని రాశాడు కదా..! మరి ఏ ప్రాతిపదికన శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు అని సీఎం విభజన రేఖ గీస్తున్నారు. గతంలోనూ తెలంగాణలో మతపరమైన రాజకీయాలు చేసి సమాజాన్ని చీల్చే కుట్రలు చాలా జరిగాయి.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రైతులకు మరింత ప్రయోజనం

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 30, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే స్థానిక రైతాంగానికి మరింత ప్రయోజనాలు చేకూరుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం ఆయిల్ పామ్ ఇండస్ట్రీ నెలకొల్పేందుకు నందిపేట మండలం లక్కంపల్లి సెజ్ కు ఆనుకుని ఉన్న స్థలాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సెజ్ ప్రాంతంలో ఫ్యాక్టరీ కోసం గుర్తించిన స్థలం అనుకూలతపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో ఇదే ప్రాంతంలో రిఫైనరీ ఏర్పాటుకు సైతం స్థలం అందుబాటులో ఉండడం, పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాకు 50 కిలోమీటర్ల లోపే చేరువగా ఉండడం, రెండు జిల్లాలలో ఇప్పటికే 17వేల ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగులో ఉండడం, మరో ఐదు వేల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉండడం వంటి అంశాలు స్థానికంగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుకూలంగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. స్థల నిర్ధారణ జరిగిన వెంటనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంసిద్ధత తెలిపారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని



రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా 75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఇతర దేశాల నుండి వంట నూనె నిల్వలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి రావడం భారంగాపరిణమించిందని, స్థానికంగానే ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించడంతో పాటు ప్రజలకు కూడా మేలు చేసిన వారవుతారని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుతో రైతులకు గణనీయమైన లాభాలు సమకూరడమే కాకుండా, ఆయిల్ పామ్ ఇండస్ట్రీ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లక్కంపల్లి సెజ్ ప్రాంతంలోని రైస్ బ్రాన్ ఆయిల్, సోయా పరిశ్రమలను కూడా నెలకొల్పేందుకు స్థలాలు అందుబాటులో ఉన్నందున వీటి ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సేంద్రీయ విధానం ద్వారా చేపడుతున్న కూరగాయల సాగు పద్ధతులను అధ్యయనం చేసి, ఇక్కడ





కూడా అదే తరహాలో కూరగాయ పంటలు సాగు చేసేలా ప్రోత్సహిస్తామని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియనందున రైతులు నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా చూసుకోవాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. నీటి లభ్యత అంతగా లేనందున యాసంగిలో వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. స్థల పరిశీలన జరిపిన వారిలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్ ఆర్వోబిల నిర్మాణానికి రూ.14.77 కోట్ల నిధులు విడుదల

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 30, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ జిల్లా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న రైల్వే క్రాసింగ్ ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ జిల్లాలోని మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ వోబి)ల నిర్మాణంతో పాటు వాటికి అనుసంధానంగా నాలుగు వరుసల రహదారుల నిర్మాణానికి రూ.14.77 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చేసిన నిరంతర కృషి ప్రభుత్వంతో జరిపిన సమన్వయ ప్రయత్నాల ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. అర్సపల్లి రైల్వే ఆర్ వోబి నిర్మాణానికి రూ.8,48,65,952, మన్మాడ్ సికింద్రాబాద్ రైల్వే లైన్ నిజామాబాద్ బైపాస్ రోడ్డు వద్ద ఆర్ వోబి నిర్మాణానికి రూ.4,04,53,437, హైదరాబాద్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై డిచ్‌పల్లి శివారు మాధవ్‌నగర్ వద్ద ఆర్ వోబి నిర్మాణానికి రూ.2,24,67,543 నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో ఆర్ వోబిల నిర్మాణంతో పాటు వాటికి అనుసంధానంగా నాలుగు వరుసల రహదారుల అభివృద్ధికి మార్గం సుగమం కానుందన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే రైల్వే గేట్ల వద్ద వాహనాల నిరీక్షణ తగ్గడంతో పాటు జిల్లా ప్రజలు, ప్రయాణికులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. అత్యవసర సేవలు, నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులకు కూడా గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది. జిల్లా అభివృద్ధికి దోహదపడే ఈ నిర్ణయంపై ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, కృషి చేసిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. జిల్లాలో కీలకమైన నిర్మాణానికి నిధులు విడుదల కావడం ప్రజల చిరకాల అవసరాన్ని నెరవేర్చే దిశగా ముందడుగు అని పేర్కొన్నారు. భివృద్ధి పనులకు సహకరించాల్సిన ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ప్రజా అవసరాల కోసం నిధులు విడుదల చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో ఇక్కడి బీజేపీ



ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను నిర్వర్తించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాకు రావాల్సిన కేంద్ర నిధులను సాధించడంలో చిత్తశుద్ధి ఉంటే, బీజేపీ ప్రజాప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు విడుదల చేయించాలని సవాల్ విసిరారు. రాజకీయ విమర్శల కంటే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# అక్టోబర్ 2న జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేద్దాం: టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 30 ( మన మీ వార్త):

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న గాంధీ విగ్రహాల వద్ద నిర్వహించ తలపెట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈసీఐఎల్ చౌరస్తా సమీపంలోని కాప్రా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమంలో ఉప్పల్, మల్కాజ్గిరి, మేడ్చల్ నియోజకవర్గాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొంటారని తెలిపారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా సంస్థల సమస్యలు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, గత నాలుగు దశాబ్దాల కాలంగా మీడియా రంగంలో చోటు చేసుకున్న విప్లవాత్మకమైన మార్పులకు తోడు, జర్నలిజం నైతిక విలువలకు సంబంధించిన పలు సూచనలు, సిఫార్సులను చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలనే డిమాండ్ మీదకి ఈ నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజా పాలన మొదలై మూడేళ్లు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గతంలో ఉన్న హెల్త్ స్కీం లను పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనకే పరిమితమైనయని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు.



# జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలకు శాస్త్ర స్కూల్ విద్యార్థుల ఎంపిక

మీ వార్త సెప్టెంబర్ 30 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం...

నల్గొండ జిల్లా అనంతారంలో సెప్టెంబర్ 29న నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడా ఎంపికల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఎంపికైన విద్యార్థుల

**వివరాలు:**

అండర్-17 కబడ్డీ విభాగంలో మాధురి, సంజన, కృష్ణ, అండర్-17 ఖో-ఖో విభాగంలో వంశీ, రక్షిత,ఈ సందర్భంగా శాస్త్ర గ్రూప్ చైర్మన్ శ్రీ మైనం చంద్రశేఖర్ గారు, డైరెక్టర్లు శ్రీమతి కరుణారావు గారు, శ్రీమతి సునీత గారు, ప్రిన్సిపాల్ షేక్ జహంగీర్ పాషా, విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని, జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శంకర్ గారు మరియు ఉపాధ్యాయ బృందాన్ని యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.



# పోలీస్ కమిషనర్ కు మాపై ఫిర్యాదు చేస్తావా?

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 30, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ నగరంలోని ధర్మపురి హిల్స్ లో రౌడిమూకలు రెచ్చిపోయాయి. ఈ నెల 28న పోలీసు ప్రజావాణిలో తమపై ఫిర్యాదు చేశారని కోపంతో రౌడిలు రెచ్చిపోయారు. మంగళవారం రాత్రి ధర్మపురి హిల్స్ లో ఫిర్యాదుదారుడి ఇంటిపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఇంటి ముందు నిలిపి ఉంచిన కారుపై రాళ్లువేసి ధ్వంసం చేశారు. నగరంలోని ధర్మపురి హిల్స్ కు చెందిన నోమాన్ మొబైల్ షాప్ నిర్వాహకుడిని కొందరు బెదిరించారు. తమకు కొత్త ఫోన్ ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డారు. దానితో బాధితులు పోలీస ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక 6వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మంగళవారం రాత్రి తమపై ఫిర్యాదు చేయడానికి జీర్ణించుకోలేని రౌడి మూక నోమాన్ ఇంటిపై దాడి చేసి బీభత్సం చేసింది. ఇంటి ముందు ఉన్న కారును సిమెంట్ ఇటుకలతో ధ్వంసం చేశారు. రౌడిషీటర్, అతని కుటుంబ సభ్యులు దాడిలో పాల్గొన్నట్లు బాధితులు ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామమోహన్ రెడ్డికి శుభాకాంక్షలు ఆకారపు అరుణ్ పటేల్

రామంతపూర్, సెప్టెంబర్ 30 ( మన మీ వార్త):



మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సామ రామమోహన్ రెడ్డిని ప్రకటించడంపై ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామ రామమోహన్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల అరుణ్ పటేల్ సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రాడ్యుయేట్ ఓటర్లు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి యువజన కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో కృషి చేస్తాయని తెలిపారు.గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రచారం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించేందుకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అరుణ్ పటేల్ పేర్కొన్నారు.

# అక్టోబర్ 2న మెదక్లో మద్యపానం నిషేధం కోసం మహాధర్నా ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి

సెప్టెంబర్ 30 మన మీ వార్త

ప్రతినిధి వెల్దుర్తి



మండలంలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో సెల్ఫోన్ విషయంలో ఓ నిండు ప్రాణాలు తీయడం దారుణమని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి అన్నారు. బుధవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో హత్యకు గురైన రామానుజం భార్య రజిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ వెల్దుర్తి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా కాదరి పుష్ప సభ్యులుగాకాదరి స్వాతి, పాంబండ సిద్ధమ్మ బిపాషాలను ఎన్నుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 2న మద్యపాన నిషేధం పై మెదక్ జిల్లా కేంద్రంలో మహిళలతో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యక్రమంలో మహిళలు పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు.

# వెల్దుర్తి సంఘానికి 5వేల మెట్రిక్ టన్నుల గోదాము మంజూరు సభ్యులంతా సంఘం అభివృద్ధికి కృషి చేయాలి: డిసిసిబి డైరెక్టర్ అనంతరెడ్డి

సెప్టెంబర్ 30 మన మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి



మండల సహకార సంఘం అభివృద్ధికి సభ్యుల సహకారం అవసరమని డిసిసిబి డైరెక్టర్ వెల్దుర్తి మండల సహకార సంఘం అధ్యక్షులు అనంతరెడ్డి తెలిపారు బుధవారం వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంఅర్ధ వార్షిక మహాజన సభ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. అనంతరంచైర్మన్ అనంత రెడ్డి మాట్లాడుతూ.. 2026- 2027 సంఘ సభ్యులకు అప్పులు స్వల్ప కాలి క రుణాలు1799 మందికి 15.04 కోట్లు దీర్ఘ కాలిక రుణాలు 66 మందికి 2.60 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 670 టన్నుల మరియు 200 కాంప్లెక్స్ పొటాషియం 53 బ్యాగులు విక్రయించినట్లు తెలిపారు. అలాగే సంఘానికి ఫుడ్ కార్పొరేషన్ నిధులనుండి ఐదువేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.కార్యక్రమంలో సంఘం సీఈవో అశోక్ వైస్ చైర్మన్ మురళి డైరెక్టర్లు కిష్టా గౌడ్ పోతిరెడ్డి హనుమంతరావు నర్సింలు శ్రీనివాస్ నాయక్ అశోక్ రెడ్డి రమేష్ చందర్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## ఘర్షణకు పోకుండా శాంతియుతంగా ఉండాలి తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

సెప్టెంబర్ 30 మన మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి





గ్రామాల్లో చిన్న చిన్న విషయాల్లో జరిగే సంఘటనలో తల దూర్చి అనవసర కేసుల్లో ఇరుక్కోవద్దని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. బుధవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు వచ్చిన డిఎస్పి మంగళవారం రాత్రి మండలంలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో జరిగిన రామానుజం హత్య విషయమై మృతుడి భార్య రజిత ప్రత్యక్ష సాక్షులను విచారించి హత్య జరిగిన హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సెల్ఫోన్ చోరీ విషయంలో జరిగిన ఘర్షణలో హత్యకు దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. తమ వ్యక్తిని చంపారని దాడులకు ప్రతి దాడులు చేస్తామని ఆలోచించకుండాశాంతియుతంగాఉండాలని అనవసరంగా ఘర్షణలకు పోయి కేసులో ఇరుక్కుంటేజైలపాలు అవుతారని డిఎస్పి అన్నారు. డీఎస్పీ వెంట తూప్రాన్ సీఐ వెంకట్ రాజ్ గౌడ్, ఎస్సై కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## భూపతి రెడ్డి . . . ఎవరి చెవిలో పూలు పెడుతున్నావు

(మన మీ వార్త) : సెప్టెంబర్ 30, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

-- నిన్న విడుదలైన నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులే . . .



రాష్ట్రం ద్వారా బిల్లులు విడుదల చేసి, కేంద్ర ప్రభుత్వానికి బిల్లులు రైజ్ చేసిన 48 నుంచి 72 గంటల్లో కేంద్రం నుంచి నిధులు విడుదల అవుతాయి. నిన్న విడుదలైన రూ.14.77 కోట్లలో రూ.13.65 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులేనని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఎవరి చేవిలో పువ్వులు పెడుతున్నావు అని నిజామాబాద్ ఎంపి అర్వింద్..

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా: పరమేశ్వర్ రెడ్డి

---- ప్రజా సేవే లక్ష్యం.. ప్రజల నమ్మకమే ముఖ్యం

ఉప్పల్, సెప్టెంబర్ 30 ( మన మీ వార్త):





ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండా అని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి స్థానిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రతి సమస్యకు తగిన పరిష్కారం లభించేలా ప్రజలతో కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పదవులు ముఖ్యం కాదని, ప్రజల నమ్మకమే ముఖ్యమని అన్నారు. రాజకీయాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటూ, అభివృద్ధి పథంలో ఉప్పల్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లడమే తన సంకల్పమని తెలిపారు. ప్రజల కోసం, ప్రజలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

-- హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ఫేస్ 2 స్పెషల్ డ్రైవ్

హబ్సిగూడ, సెప్టెంబర్ 30 ( మన మీ వార్త):





ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, ఉప్పల్ నియోజకవర్గ ఎస్ఐఆర్ స్పెషల్ డ్రైవ్ ఇన్చార్జ్ ఎన్.వీ.ఎస్.ఎస్. ప్రభాకర్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్లో ఎస్ఐఆర్ ఫేజ్--2 స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.వీ.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్లో తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, అర్హులైన వారు ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, జిల్లెల రవీందర్ రెడ్డి, బొమ్మగౌని రఘుపతి గౌడ్, సంజయ్ పటేల్, బండి పద్మక్క, రంగ రవి పడతియ నాయక్, రాజు నాయక్, సురేష్ అల్కాపూరి, కట్ట భాస్కర్, శాంతికుమార్, గీతా సాదినేని, కొండేరు స్రవంతి, లక్ష్మి, భరత్ జి, గుండేటి వెంకటేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ A-బ్లాక్ అధ్యక్షుడిగా మాట్ల క్రాంతి కుమార్

-- అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తా: మాట్ల క్రాంతి కుమార్

జవహర్ నగర్ సెప్టెంబర్ 30: (వార్త ప్రతినిధి)



మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ఎ-బ్లాక్ అధ్యక్షుడిగా మాట్ల క్రాంతి కుమార్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. ఎస్సీ సెల్ ఎ-బ్లాక్ అధ్యక్షుడిగా తన నియామకం ఒక పదవి మాత్రమే కాదని, గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని మాట్ల క్రాంతి కుమార్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## పర్వతగిరిలో కంది పప్పు మిల్లు ఏర్పాటుకు స్థల పరిశీలన

-- అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.
పర్వతగిరి, సెప్టెంబర్ 30:



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక, పర్వతగిరి మార్కెట్ యార్డులను క్షేత్ర స్థాయి అధికారులతో సందర్శించారు. వీవోల సభ్యులతో కలిసి ఆర్గానిక్ పప్పు దినుసులు, మిల్లెట్స్, మిల్లు,అరటి,మరియు మోదుగు ఆకుల తో విస్తరులు, టిఫిన్ ప్లాట్,తదితర ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లును ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా పంటలకు విలువ జోడించడంతో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు. మిల్లు ఏర్పాటుకు అవసరమైన స్థలం, వివో బిల్డింగ్ కు స్థల పరిశీలన, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పర్వతగిరి మండలంలోని దౌలత్నగర్, ఉట్టి తండా అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత సరిగా పాటించకపోవడంపై సంబంధిత అంగన్వాడీ టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు యూనిఫాం తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా ఉండేలా ఆయాలు చూడాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్వాడీ టీచర్లకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని అంగన్వాడీ సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఉట్టి తండ లోని బుద్ధి మాధ్యమం




తో ఉన్న పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలకరించి వారిని భవిత సెంటర్ల కు పంపించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.. ఈ కార్యక్రమం లో డీఆర్డీవో నాగపద్మజా,జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వత గిరి తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహబూబాబాద్ జిల్లా.మీ ప్రమాణం యాప్ లో ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసుకోవాలి..

-- ఈ- డిస్టిక్ మేనేజర్ యుగంధర్.

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ప్రభుత్వ నిబంధనలు సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారి ఆదేశాల ప్రకారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం తో పాటు ఇతర క్షేత్రస్థాయి ప్రభుత్వ, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రభుత్వం నుండి జీతం తీసుకునే ప్రతి ఒక్కరు మీ ప్రమాణం యాప్ లో ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసుకుని ముఖచిత్రం హాజరు నమోదు ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు, అందులో భాగంగానే సాంకేతిక పరిజ్ఞానం తీసుకోవలసిన చర్యలు ఎలా యాప్ ను వినియోగించాలి, అనే అంశాలపై కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, మళ్లీ ఒకసారి ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు, ఈ శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి పలు సమస్యలు అంశాలపై సందేహాలను జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ యుగంధర్ సమాధానాలు ఇస్తూ యాప వినియోగం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ తరగతులలో కలెక్టరేట్ టెక్నికల్ సిబ్బంది కె.అశోక్, అన్ని విభాగాల సబ్ స్టాఫ్ పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 నవంబర్ 1ని అర్హత తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 01-11-2026 నాటికి కనీసం 3 సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫీశీటీఎ-18 దరఖాస్తును ~ాజు~ాలకు (లేదా) నియమిత అధికారికి సమర్పించాలన్నారు. నవంబర్ 6 వరకు ఫారం-18 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబర్ 20 వరకు ముసాయిదా జాబితా తయారీ, ముద్రణ ప్రక్రియ పూర్తి చేసి, నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. అదే రోజు నుంచి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. డిసెంబర్ 25లోగా వాటిని పరిష్కరించి, సప్లిమెంట్లను సిద్ధం చేస్తారు. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు.

## రోషన్ అలీ బాబా దర్గా వద్ద భక్తిశ్రద్ధలతో వేడుకలు

-- అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి



రామంతాపూర్, సెప్టెంబర్ 30 ( మన మీ వార్త ):



రామంతపూర్ మెయిన్ రోడ్డులోని రోషన్ అలీ బాబా దర్గా వద్ద మహమ్మద్ అబ్బ ఫైజాన్ ఆధ్వర్యంలో గ్యారమీ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని



పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, భక్తులు కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్, మహమ్మద్ నయీమ్, ఉపేందర్ రెడ్డి, ఎండీ జాంగీర్, ఎండీ షఫీ, విజయ భాస్కర్, గంగాపుత్ర అశోక్, గంగాపుత్ర ఎండీ మతీన్, సదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. గ్యారమీ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు మహమ్మద్ అబ్బ ఫైజాన్ పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, సేవ, సోదరభావానికి ప్రతీకగా రామంతపూర్‌లో గ్యారమీ ఉత్సవాలు ఘనంగా సాగాయి.

## జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అక్టోబర్ 2న గాంధీ విగ్రహం ముందు నిరసన

మన మీ వార్త సెప్టెంబర్ 30వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

టీయూడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కమిటీ ఆదేశానుసారం అక్టోబర్ 2, 2026ను "పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్" దినంగా పాటించాలని కమిటీ తీర్మానించింది. అందులో భాగంగా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గాంధీ విగ్రహాశీ ముందు నిరసన వ్యక్తం చేస్తూ వినతిపత్రం సమర్పించనున్నాం. కావున యూనియన్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కాగలరు...
సమయం:ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కమిటీ
టీయుడబ్ల్యూజే (ఐజేయు)

# ఆహార భద్రతపై డీఎల్ఏసీ సమావేశం

-- రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు

మన.మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.
వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 30:

జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డీఎల్ఏసీ) సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు అందించే ఆహార నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వంటశాలలు, ఆహార పదార్థాల నిల్వ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించేలా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీలో తగిన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార భద్రత ప్రమాణాల అమలుపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చిరు వీధి ఆహార వ్యాపారులకు పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలపై తగిన శిక్షణ అందించి, ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత ప్రమాణాలపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఆహారం అందించే డైట్ క్యాంటీన్లలో తరచూ తనిఖీలు నిర్వహించాలని, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అలాగే పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వినియోగించే తాగునీటి నాణ్యతను నిర్ధారించేందుకు నీటి నమూనాలను పరీక్షలకు పంపించాలని గ్రౌండ్ వాటర్ శాఖ అధికారిని ఆదేశించారు. తాగునీటి నాణ్యతపై క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు.





ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజిరెడ్డి, ఏడీ ఫిషరీస్ శ్రీపతి,ఆహార పరిరక్షణ అధికారి సీహెచ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి కొత్త ఉపాధి కేంద్రాలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






ఉత్పత్తులకు వరంగల్ జిల్లా బ్రాండ్ గుర్తింపు తీసుకురావాలని సూచన వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 30, 2026: వరంగల్ జిల్లా డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో రాణి రుద్రమదేవి జిల్లా సమాఖ్య 12వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మండల సమాఖ్య ను ఉద్దేశించి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని 11 మండలాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొబైల్ సూపర్ మార్కెట్లు, జిరాక్స్ కేంద్రాలు, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు, పప్పు మిల్లులను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంజూరైన గ్రామ సంఘ భవనాల నిర్మాణాలను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, వాటికి వరంగల్ జిల్లా బ్రాండ్ గుర్తింపు తీసుకువచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వరంగల్ జిల్లా ప్రత్యేకతను ప్రతిబింబించే ఉత్పత్తులను తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా మార్కెటింగ్ చేసేలా మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ కే. నాగపద్మ మాట్లాడుతూ, మహిళా సంఘాలకు వివిధ జీవనోపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి ఉమ, కోశాధికారి స్వప్న, పాలకవర్గ సభ్యులు, అదనపు



డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీపీఎం అనిల్‌కుమార్, డీపీఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ పత్తి కొనుగోళ్లు సజావుగా జరగాలి

-- కపాస్ కిసాన్ యాప్ ద్వారా నే స్లాట్ బుక్ చేసుకోవాలి

-- లీగల్ మెట్రాలాజి అధికారులు తనిఖీలు నిర్వహించాలి జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





జీన్నింగ్ మిల్లుల యజమానులు అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలి
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా, సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు
బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ రవి తో కలిసి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి రివ్యూ నిర్వహించారు
ఈ సందర్భంగా జిల్లా లో పత్తి సాగు,అంచనా దిగుబడి,మద్దతు ధర,కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మొదలగు అంశాల మీద కలెక్టర్ విస్తృతంగా అధికారులతో చర్చించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పనిచేసి పత్తి కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అన్నారు
ఈ మార్కెటింగ్ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాకు రూ. 8,667 మద్దతు ధరగా నిర్ణయించిందన,పత్తిలో తేమ శాతం 8 నుండి 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలన్నారు
ఈ సీజన్ కి 75747 ఎకరాల్లో పత్తి సాగు కాగా...... 681723 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తోందని అంచనా వేయడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా సీసీఐ అధికారులు త్వరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. జీన్నింగ్ మిల్ లలో ఉన్న తూకం యంత్రాలను అలాగే వె బ్రిడ్జి లను లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీ చేయాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ మద్దతు ధర (మీరా)ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు ఆధార్ నెంబర్ తో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. స్థానిక మండల తహసీల్దార్, వ్యవసాయ, పోలీస్,~ావీజ సెక్రటరీ, సీసీఐ, రైతు మొదలగు వారితో కమిటీ ని నియమించి పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరగాలన్నారు
వ్యవసాయ, పంచాయతీ శాఖ అధికారులు గ్రామ స్థాయి లో స్లాట్ బుకింగ్, తేమ శాతం మొదలగు అంశాల మీద రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశం లో ఐమీూ అనురాధ, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, చీూఐజూ,అగ్రికల్చర్,ట్రాన్స్పోర్ట్,~ావీజ సెక్రటరీ లు, లీగల్ మెట్రాలాజి, అగ్నిమాపక శాఖ అధికారులు, జీన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులు బాధ్యతాయుతంగా నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ సర్వే, పై ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ రీ సర్వే పనులలో వేగం పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ, కొలతలు, భూ వివరాల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.
భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తూ, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి , అన్ని మండలాల తహసిల్దార్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ అధికారులు, వృద్ధాశ్రమ నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష

-- సేవా దృక్పధం తో వృద్ధ ఆశ్రమాలను నిర్వహించండి

-- వసతులు బాగుండాలి వృద్ధాశ్రమాలకు లైసెన్స్ తప్పనిసరి జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వృద్ధులు ఇబ్బందులు పడొద్దు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిసేవా దృక్పధం తో వృద్ధాశ్రమాలను నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని పది వృద్ధాశ్రమాలను సెప్టెంబర్ ఇరవై ఐదు నుండి ముప్పై వరకు నిర్వహించిన తనిఖీలో భాగంగా ఆశ్రమాలలో కనీస ప్రమాణాలు పై అధికారులు సమర్పించిన నివేదికలపై బుధవారం రోజున మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులు, ఆయా వృద్ధాశ్రమాల నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వృద్ధులకు అండగా వృద్ధాశ్రమాల నిర్వహణ ఉండాలని అన్నారు వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నీ వసతులు ఉండాలన్నారు చాలా మంది నిర్వాహకులు వృద్ధాశ్రమాల కనీస ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్వహిస్తున్నారని, ఇలాగే కొనసాగితే సంబంధిత నిర్వాహకులకు నోటీస్ అందించడం జరుగుతుందన్నారు ఆ తర్వాత చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇది మొదటి అవకాశంగా భావించి, భవిష్యత్ కార్యాచరణ, ముందు చూపుతో పని చేయాలని,ఈ సమీక్ష ఒక సెన్సిటిజేషన్ గా భావించాలని తెలిపారు. ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ వస్తుందా అని అడుగగా కొంతమందికి వస్తుందని, అట్టి మొత్తం వారి వారి వ్యక్తిగత అవసరాలకు ఉపయోగిస్తున్నామని, కొందరికి ఆధార్ కార్డ్స్ లేవని చెప్పగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని, ఆధార్ కోసం సంబంధిత తహసీల్దార్ తో మాట్లాడి అవసరమైన డాక్యుమెంట్స్ కలెక్ట్ చేసుకొని ఆధార్ కార్డ్ జారీ కోసం చర్యలు తీసుకోవాలని, ఒక్కో వృద్ధాశ్రమాన్ని సందర్శించి కనుక్కోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ కు సూచించారు. వృద్ధాశ్రమాలు లైసెన్స్ కలిగివుండాలని, సంబంధిత అధికారులను సంప్రదించి లైసెన్స్ పొందాలని, లైసెన్స్ ఉన్నవారు రెన్యువల్ గడువు తర్వాత సరిచేసుకోవాలని, సీసీ కెమెరాల నిర్వహణ ఉండాలని అన్నారు సేవా దృక్పథంతో పని చేసి వయో వృద్ధులకు సేవలందించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, సిడిపిఓలు వి సింధురాణి, సిహెచ్ అవంతి, కె స్వాతి, ఇంచార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ, రాజేష్ ,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఝాన్సీ, పద్మ, వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...





# స్వచ్ఛ సేవకుల ఆరోగ్య పరిరక్షణే జీడబ్ల్యూఎంసీ ధ్యేయం: కమిషనర్ వెంకన్న

-- పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్ వెంకన్న

-- ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు

-- కార్మికులకు హెల్త్ కార్డులు, పీపీఈ కిట్లు, ఐడీ కార్డుల పంపిణీ

మన మీ వార్త సెప్టెంబర్ 30
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం కమిషనర్ టి. వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు కంటి పరీక్షలను స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వరంగల్ జిల్లా యూపీహెచ్‌సీల వైద్య సిబ్బంది ద్వారా రక్త పరీక్షలు, ఇతర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి హెల్త్ కార్డు అందజేసి, వారి ఆరోగ్య వివరాలను అందులో నమోదు చేయనున్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే వైద్య శిబిరాలతో పాటు సమీపంలోని యూపీహెచ్‌సీల ద్వారా కూడా వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు. స్వచ్ఛత హీ సేవలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు అవసరమైన పీపీఈ కిట్లను సపాయి మిత్రులకు అందజేశారు. అలాగే ర్యాగ్ పిక్కర్లు, వ్యర్థాల సేకరణలో పాల్గొనే కార్మికులకు జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో కమిషనర్ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంలో చురుకుగా పనిచేస్తున్న ఇద్దరు స్వచ్ఛ ఆటో డ్రైవర్లను గుర్తించి కమిషనర్ వెంకన్న సన్మానించారు.



ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ నగర పారిశుద్ధ్యానికి వెన్నెముకైన కార్మికుల ఆరోగ్యమే లక్ష్యమని, వారు నగర పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తున్నారని, వారి ఆరోగ్యం మరియు భద్రతకు జీడబ్ల్యూఎంసీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా కార్మికుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సానిటరీ సూపర్‌వైజర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.







# 4వ వార్డులో కుక్కల బెడద.. రెండేళ్ల చిన్నారిపై దాడి!

-- కుక్క కాటుతో చిన్నారి ముఖానికి తీవ్ర గాయాలు

-- వీధి కుక్కల దాడులతో కాలనీవాసుల్లో భయాందోళన

-- మున్సిపల్ కమిషనర్,అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
సెప్టెంబరు 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బాలనగర్ కాలనీలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రంగా మారుతోంది. తాజాగా రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి చేయడంతో చిన్నారి ముఖానికి గాయాలయ్యాయి. ఈ ఘటనతో చిన్నారి తల్లిదండ్రులతో పాటు కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.బాలనగర్ కాలనీలో చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు రోడ్లపై సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులే లక్ష్యంగా కుక్కల దాడులు జరుగుతుండటంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మరింత పెరుగుతోంది. గతంలో కూడా వీధి కుక్కల దాడుల్లో పలువురు గాయపడిన ఘటనలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. సమస్య తీవ్రత తెలిసినా



కుక్కల నియంత్రణకు శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

**చిన్నారి ఘటనతోనైనా మేల్కొంటారా?**

రెండేళ్ల చిన్నారిపై కుక్క దాడి ఘటనతోనైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ఇళ్ల పరిసరాలు, కాలనీ ప్రధాన రహదారుల వద్ద కుక్కల గుంపులను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న వీధి కుక్కల సమస్యపై మున్సిపల్ అధికారులు ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు...

# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు.. రూ.10 వేల జరిమానా

-- సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (30):

అదనపు కట్నం కోసం భార్యను వేధించడమే కాకుండా రాయితో తలపై మోదీ హత్య చేసిన భర్తకు జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు విధించిందని మేరకు బుధవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. శివంపేట మండలం కొత్తపేటకు చెందిన బుచ్చ అశోక్‌కు అల్లీపూర్‌కు చెందిన మినాతో సుమారు మూడేళ్ల క్రితం వివాహమైంది.వివాహ సమయంలో కిలో వెండి,8 తులాల బంగారం,ద్విచక్ర వాహనం తో పాటు రూ.50 వేల నగదును కట్నంగా ఇచ్చారు.వివాహమైన ఐదు నెలల తర్వాత అశోక్ అదనపు కట్నం కోసం మినాను మానసికంగా, శారీరకంగా వేధించసాగా డు.ఈ విషయంపై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు నిర్వహించినప్పటికీ అతనిలో మార్పు రాలేదు.రూ.లక్ష అదనపు కట్నం కావాలని డిమాండ్ చేస్తూ 22.01.2023న మినాను ఇంటి నుంచి వెళ్లగొట్టాడు.02.03.2023న ఉదయం 10 గంటల సమయంలో మినా తన తల్లిదండ్రులు,గ్రామ పెద్దలతో కలిసి భర్త ఇంటికి వెళ్లింది.ఈ సందర్భంగా పంచాయతీ పెట్టి తన పరువు తీస్తోందనే నెపంతో అశోక్ భార్య మీనను ఆమె తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన మినాను నర్సాపూర్‌లోని ఓ ఆసుపత్రికి,అనంతరం మెరుగైన చికిత్స పోచం హైదరాబాదుకు లించారు. చికిత్స పొందుతూ 05.03.2023న మృతి చెందింది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రవికాంత్ కేసు నమోదు చేశారు.అప్పటి దర్యాప్తు అధికారి,తూప్రాన్ సీఐ శ్రీధర్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాధారాలను సేకరించారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ కోర్టులో బలమైన వాదనలు వినిపించారు.ప్రస్తుత తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్,శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడు బుచ్చ అశోక్‌కు జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్పీ తెలిపారు.ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్,కానిస్టేబుల్ రవీందర్ గౌడ్,సీడీఓ ఆనంద్ సహకరించారని తెలిపారు.నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, పటిష్టమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తూప్రాన్ సిఐ వెంకటరాజ గౌడ్ శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి గారిని మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# హాస్టల్ లో వసతులు బాగుండేలా చర్యలు చేపట్టాలిలి హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి



మన మీ వార్త సెప్టెంబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



శాయంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

హాస్టల్ లో వసతులు బాగుండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వసతులు, విద్యార్థినులకు అందించే భోజనం, పాఠశాలలో పారిశుద్ధ్యం, విద్యా సౌకర్యాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ హాస్టల్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. సదుపాయల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డివిస్ వెంకన్న, స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి



పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామానికి చెందిన తక్కలపెల్లి అఖిల్, కుడుదుల లింగయ్య, మూలగుండ్ల పద్మ , అలాగే గూడేపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సుమంత్ గౌడ్, నూకల ఐలు కొమురు వివిధ కారణాలతో మృతి చెందగా, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి నేడు వారి నివాసాలకు వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఎండీ అఫ్రీజ్ తండ్రి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి, శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని మరియు భాగీర్తిపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, సినీ యాక్టర్ తాళ్లపెల్లి దామోదర్ గౌడ్ హార్ట్ సర్జరీ అనంతరం ఇంటి వద్ద కోలుకుంటుండగా, ఆయనను పరామర్శించారు. అలాగే ప్రమాదంలో కాలు విరిగి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పిట్టల రతన్ కుమార్, తోట సదానందం గార్లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ సౌజన్యంతో పాఠశాలలో ఆర్వో ప్లాంట్

## - విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (30):

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు పరిశ్రమ సౌజన్యంతో పాంబండ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను బుధవారం సర్పంచి సమత వేణుగోపాల్ రెడ్డి,పరిశ్రమ ప్రతినిధి చైతన్య ప్రారంభించారు.హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్లెయిర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. సాయినాథ్ సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్‌ను, అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న 140 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చిన హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్,క్లెయిర్ ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులకు ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవి, ఎంఈవో బుచ్చా నాయక్, ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు,వామన్ శర్మ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కళాశాల ప్రిన్సిపాల్ కి వినతిపత్రం ఎస్ఎఫ్ఐ

-- బొజ్జ హేమంత్ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షులు



హనంకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా ఎస్ ఎఫ్ ఐ పరకాల పట్టణ అధ్యక్షులు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ పల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని అలాగే విద్యార్థినీ విద్యార్థులు బాత్రూమ్స్ లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని కాబట్టి వెంటనే వారికి బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు, విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో అనేక ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ గర్ల్స్ కన్వీనర్ వర్ష ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు రాహుల్ , అజయ్, బన్నీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వివాదంపై చర్యలు తీసుకోవాలి





కాసిపేట, సెప్టెంబర్ 30:

రేగులగూడ ఆశ్రమ పాఠశాలలో బియ్యం దొంగతనం జరుగు తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియో నేపథ్యంలో తుడుందెబ్బ నాయకులు బుధవారం పాఠశాలను సందర్శి ంచారు. పాఠశాలలో నెలకొన్న పరిస్థితులపై సిబ్బందిని ఆరా తీశారు. పాఠశాలలో సామగ్రి తరలింపుపై ప్రశ్నించగా, అక్కడ పనులు జరుగుతున్నాయని, అందులో భాగంగానే ఇసుకను తరలిస్తున్నట్లు సిబ్బంది సమాధానం ఇచ్చారని తుడుందెబ్బ నాయకులు తెలిపారు. దీనిపై వారు ప్రశ్నించగా, హెడ్మాస్టర్ కుర్చీ కోసం లక్ష్మి అనే ఉపాధ్యాయురాలు ఈ వ్యవహారం చేస్తున్నారని ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. వాచ్మెన్‌ను ప్రశ్నించగా.. తాను కొద్దిసేపు బయటకు వెళ్లానని, ఈ విషయంపై తనకు తెలియదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగానే ఈ పరిణామాలు చోటుచేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తుడుందెబ్బ నాయకులు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ఇద్దరు ఉపాధ్యాయులు, వాచ్మెన్‌పై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, కాసిపేట మండల అధ్యక్షుడు మంగ శ్రీకాంత్, విద్యార్థి సంఘం కోశాధికారి చిక్రం రాందాస్ మండల మహిళా అధ్యక్షురాలు సెడ్మకి రాధ తదితరులు పాల్గొన్నారు.

## భార్య, మామ వేధింపులనుండి కాపాడండి..

మన మీ వార్త సెప్టెంబర్ 30వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ జిల్లా హన్మకొండ మండలం గోకుల్ నగర్ కు చెందిన గాజా ఏ ఈమని నిశ్చిత ( సాఫ్ట్వేర్ ఉద్యోగి ) తండ్రి గాజ శివమూర్తి ( ఎలక్ట్రిసిటీ ఉద్యోగి )వేధింపుల నుండి తనను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రిష్ణా జిల్లా తాడిగడప సాయినగర్ కు చెందిన ఈమని శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తాను 2011-15 వరకు కిట్స్ కాలేజీ లో బి-టెక్ పూర్తి చేసానని, ఆ సమయంలో నా క్లాసుమేట్ గాజ నిశ్చిత తో పరిచయం ఏర్పడిందని అనంతరం పెద్దల సమక్షంలో 2023 లో పెళ్లి జరిగిందని తెలిపారు.పెళ్లైన పది రోజులకు ఉద్యోగం నిమిత్తం (యు కె ) వెళ్లడం జరిగిందని, ఒక సంవత్సరం తర్వాత సెప్టెంబర్ 2024 న ఉద్యోగం మానిపించి రమ్మన్నారని తెలిపారు.తన భార్యకు వీసా రానందున తనను బలవంతం గా రమ్మని అనడం తో వచ్చానన్నారు.వచ్చిన రెండు నెలలు బాగానే గడిచాయని అనంతరం నా భార్య సెల్ ఫోన్ లో చూడకూడని చాటింగ్ లు వీడియోలు, మెసేజ్ లు చూసి మా మామ శివమూర్తి కి తెలుపగా తన కూతురు కు చెప్పానని, వినడం లేదని నీవే ఓపిక పట్టాలి, సర్దుకుపొమ్మని చెప్పారని,లేనిచో విడాకులు తీసుకొమ్మని తెలిపారు.ప్రతినెలా మా అత్త ఇంటి తాలుకు ఖర్చుల ఈ ఎం ఐ కోసం నా అకౌంట్ నుండి, ఫోన్ పే ద్వారా నా భార్య, చెల్లి కూడా డబ్బులు వేయించుకున్నారని తెలిపారు.నన్ను మానసికంగా శారీరకంగా కొడుతూ ఓర్చుకో, లేకుంటే కేసు పెడతామని బెదిరించారని తెలిపారు.నా వద్ద అన్ని రకాల ఆధారాలు ఉన్నాయని,వరకట్నం వేధింపులు, ఇతరత్రా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, లోకల్, నాన్ లోకల్ అంటూ ఫీలింగ్స్ తెచ్చి బెదిరింపు కాల్స్ చేస్తున్నారన్నారని,దయచేసి మా మామ, భార్య వేధింపుల నుండి కాపాడాలని, తగిన న్యాయం చేయాలని శశిధర్ రెడ్డి కోరారు.

# మున్సిపల్ సమావేశంలో జర్నలిస్టులకు అవమానం?

-- కౌన్సిల్ సమావేశం నుంచి మీడియాను బయటకు పంపిన కమిషనర్!

-- మున్సిపల్ సమావేశంలో 'మీడియా'పై ఆంక్షలు, జర్నలిస్టులను పిలిచి అవమానం

-- ప్రజా సమస్యల సమావేశంలో మీడియాకు చోటేది?

-- కౌన్సిల్ మీటింగ్‌కు పిలిచి,బయటకు వెళ్లమన్నారంటూ జర్నలిస్టుల ఆవేదన

-- మున్సిపల్ కార్యాలయంలో ఫోర్త్ ఎస్టేట్‌కు గౌరవం లేదా?

-- పారదర్శకతపై ప్రశ్నలు,జర్నలిస్టులను బయటకు పంపడంపై విమర్శలు







ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబరు 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : ప్రజా సమస్యలు, పట్టణ అభివృద్ధి, మున్సిపల్ పాలనకు సంబంధించిన అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించిన ఘటన చర్చనీయాంశంగా మారింది. సమావేశానికి హాజరైన పాత్రికేయులను మీటింగ్ హాల్ నుంచి బయటకు వెళ్లాలని మున్సిపల్ కమిషనర్ మైక్ ద్వారా ఆదేశించారంటూ జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ గ్రూపులో సిబ్బంది ద్వారా సమాచారం అందడంతో పలువురు జర్నలిస్టులు సమావేశాన్ని కవర్ చేసేందుకు కార్యాలయానికి చేరుకున్నారు. అయితే ఉదయం సుమారు 11 గంటల సమయంలో సమావేశ మందిరంలో ఉన్న జర్నలిస్టులను బయటకు వెళ్లాలని కమిషనర్ మైక్ ద్వారా సూచించినట్లు పాత్రికేయులు తెలిపారు.ప్రజలకు సంబంధించిన సమస్యలు, మున్సిపల్ అభివృద్ధి పనులు, కౌన్సిల్ నిర్ణయాలు వంటి అంశాలను ప్రజలకు తెలియజేయడం మీడియా బాధ్యత అని జర్నలిస్టులు పేర్కొన్నారు. అలాంటి సమావేశాన్ని కవర్ చేసేందుకు వచ్చిన మీడియా ప్రతినిధులను బయటకు వెళ్లాలని ఆదేశించడం సరైన విధానమేనా అంటూ వారు ప్రశ్నించారు.కౌన్సిల్ సమావేశంలో చర్చించే అంశాలు ప్రజా ప్రయోజనానికి సంబంధించినవే అయినప్పుడు, సమావేశానికి మీడియాను ఆహ్వానించి అనంతరం బయటకు వెళ్లాలని చెప్పడం ఎందుకంటూ పాత్రికేయులు ప్రశ్నించారు. సమావేశం మీడియాకు అందుబాటులో ఉండకూడదనుకుంటే ముందుగానే స్పష్టమైన నిబంధనలు లేదా కారణాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ ఘటనపై స్థానిక పాత్రికేయ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమని, ప్రభుత్వ, స్థానిక సంస్థల కార్యకలాపాలపై ప్రజలకు సమాచారం అందించడంలో జర్నలిస్టులు వారధిగా వ్యవహరిస్తారని వారు పేర్కొన్నారు.అయితే సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులు ఉండటంపై మున్సిపల్ అధికారుల వైఖరి, వారిని బయటకు వెళ్లాలని ఆదేశించడానికి కారణాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. సమావేశానికి సంబంధించిన నిబంధనలు, మీడియా ప్రవేశంపై మున్సిపల్ శాఖకు ఉన్న మార్గదర్శకాలు ఏమిటన్నది కూడా అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది...

# పార్కింగ్ ప్లాన్ పక్కన పెట్టారా..?

-- ప్రైవేట్ ఆసుపత్రుల్లో పార్కింగ్‌కు బదులు సెల్లార్లలో ఎక్స్‌రే, ల్యాబ్‌లు, స్టోర్ రూములు?

-- రోడ్లపైనే రోగుల వాహనాలు...నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు

-- అత్యవసర వేళల్లో అంబులెన్స్‌లకు దారి ఎక్కడ..?

-- ఆసుపత్రులకు అనుమతులిచ్చే ముందు పార్కింగ్ పరిశీలించారా?

-- భవన అనుమతుల్లో చూపిన పార్కింగ్ స్థలం వాస్తవంగా అందుబాటులో ఉందా?






ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబరు 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్లు, షాపింగ్ మాల్స్ సంఖ్య పెరుగుతోంది. అయితే వీటికి వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ మాత్రం పట్టణంలో తీవ్రమైన సమస్యగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల పరిసరాల్లో రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు, స్థానికులు చెబుతున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకునే సమయంలో పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్ స్థలాన్ని అనంతరం ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని ఆసుపత్రుల సెల్లార్ ప్రాంతాల్లో ఎక్స్‌రే, ల్యాబ్, స్టోర్ రూమ్‌లను ఏర్పాటు చేసి, అందుబాటులో ఉన్న స్థలాన్ని సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రోగులు, వారి వెంట వచ్చే వాహనాలు రోడ్లపైనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు అంటున్నారు.

**రోడ్డుపైనే పార్కింగ్.. రాకపోకలకు ఆటంకం...**

కొత్త బస్టాండ్, రాజీవ్ చౌక్, కొత్తకోట రోడ్డు, పెబ్బేరు రోడ్డు, సీవీ రామన్ కళాశాల రోడ్డు పరిసరాల్లో ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, ఇతర వాణిజ్య సంస్థలు అధికంగా ఉన్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ఆసుపత్రులకు వచ్చే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను రోడ్లపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని వాహనదారులు చెబుతున్నారు. ఒకవైపు ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుండగా.. మరోవైపు తగిన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల రహదారులపై వాహనాల ఒత్తిడి పెరుగుతోంది. ఫలితంగా స్థానికులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంబులెన్స్‌కు దారి దొరికేనా..?**

ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్య కేవలం ట్రాఫిక్‌కు సంబంధించినది మాత్రమే కాదని స్థానికులు అంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వేగంగా ఆసుపత్రికి చేరుకోవాల్సి ఉంటుంది. రోడ్లపై వాహనాలు అడ్డంగా నిలిచిపోతే అంబులెన్స్‌ల రాకపోకలకు ఆటంకం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులకు ఒక్కో నిమిషం కీలకమైన నేపథ్యంలో ఆసుపత్రుల చుట్టుపక్కల రహదారులు వాహనాలతో నిండిపోవడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**అనుమతుల సమయంలో పార్కింగ్ పరిశీలించారా..?**

ప్రైవేట్ ఆసుపత్రులకు భవన నిర్మాణ అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ కోసం కేటాయించిన స్థలం, భవన వినియోగం, సంబంధిత నిబంధనలు పరిశీలించారా? అనుమతి సమయంలో చూపించిన పార్కింగ్ స్థలం ప్రస్తుతం కూడా అదే విధంగా అందుబాటులో ఉందా? లేక దాని వినియోగం మారిపోయిందా? అన్న అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.పార్కింగ్ స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం అధికారులు ఏ చర్యలు తీసుకుంటారు? రోడ్లపై వాహనాల పార్కింగ్‌ను



నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. వనపర్తి పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆసుపత్రులకు వచ్చే రోగుల భద్రత, అంబులెన్స్‌ల సులభ రాకపోకలు, ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత మున్సిపల్, టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు...

# ట్రాన్స్‌జెండర్ల హక్కులపై అవగాహన

-- చట్టపరమైన హక్కులు, రక్షణలపై అవగాహన కల్పించిన డీఎస్పీ బాలాజీ

-- ట్రాన్స్‌జెండర్లకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై వివరణ

-- ప్రజా శాంతి, భద్రతకు సహకరించాలని సూచన

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబరు 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : ట్రాన్స్‌జెండర్లకు చట్టపరంగా కల్పించిన హక్కులు, రక్షణలు, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై జిల్లా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా భరోసా సెంటర్ ఇన్‌చార్జ్ ఎస్సై అంజాద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ హాజరై ట్రాన్స్‌జెండర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్లకు చట్టం కల్పించిన హక్కులు, రక్షణలు, వారి కోసం అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలు, ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా అందించే సేవలను డీఎస్పీ బాలాజీ వివరించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు చట్టపరమైన సహాయం కోసం సంబంధిత పోలీసు అధికారులు, సహాయ వ్యవస్థలను సంప్రదించాలని సూచించారు.ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవప్రదంగా, భద్రతతో జీవించేలా అవసరమైన సహాయాన్ని అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. అదే సమయంలో ప్రజా శాంతి, భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా వ్యవహరించాలని సూచించారు. పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణతో పాటు వారి భద్రతకు అందుబాటులో ఉన్న వ్యవస్థలపై అవగాహన పెంచడం ద్వారా సమస్యలు ఎదురైనప్పుడు వాటిని చట్టబద్ధంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు పాల్గొన్నారు...






# మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన





హెల్మెట్ ధరించాలి.. మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి
డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం
సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
పోలీస్ కళాబృందం

**కామారెడ్డి, రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కామారెడ్డి జిల్లా బస్టాండ్ ఆవరణలో బుధవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటలు, కళారూపాల ద్వారా ప్రయాణికులకు పలు సూచనలు చేశారు.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి, ఇతర డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన సమాచారాన్ని 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే వస్తువులు, అనుమానాస్పద కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత**

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం సూచించింది. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ నేరాల టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

**రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

**మహిళల భద్రతకు షీ టీమ్**

మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. షీ టీమ్ నంబర్: 8712686094కు సమాచారం అందించవచ్చని తెలిపారు. అదేవిధంగా బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులు తమ విలువైన వస్తువులు, బ్యాగులు, మొబైల్ ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. దొంగతనాలు, మోసాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, యు. శేషారావు, కానిస్టేబుళ్లు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి షీ టీమ్ సభ్యులు పీసీ భూమయ్య, డబ్ల్యూపీసీ ప్రవీణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవో 6ను వెంటనే అమలు చేయాలి.

అమలు కోసం స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలి.

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాలు జీవో 6ను అమలు చేయాలని, జీవో నం.6 అమలుకై స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలనీ డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డీఆర్ఓ గీతకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, సుధాకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మూడు కేటగిరీలుగా కనీస వేతనాలను ప్రకటించారన్నారు. ఆ వెలుగులో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1న గెజిట్ విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం 14 వేల నుండి 20 వేల వరకు కనీస వేతనాలు ఉండాలన్నారు. ఈ జీవో ద్వారా కోటి మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ఆచరణలో ఇది అమలు కావడం లేదని ఆరోపించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆశ, అంగన్వాడిల్లో ఇప్పటికీ ఈ జీవో అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి 6500 నుండి 12 వేల వరకు మాత్రమే వేతనాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ ప్రైవేటు, కార్పొరేట్ పరిశ్రమలు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు కూడా ఈ జీవో అమలు కావడం లేదన్నారు. వాస్తవానికి పెరుగుతున్న ధరలకు ఇస్తున్న వేతనాలకు పొంతనలేదని, జీవో 6 ప్రకారం ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు కూడా సరిపోవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఈ జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని, ఈ జీవో అమలు కోసం ప్రత్యేక స్క్వాడ్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శిలు బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, రవి, లింగం, తారాచంద్, సుమలత, రాధా, సుమ, పద్మ, లింగం, గంగాధర్, రాజన్న, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కలో పౌర హక్కుల దినోత్సవం




శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (30):

మండల పరిధిలోని చిన్న గొట్టిముక్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఆర్ఐ నిరంజన్ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు.అంటరానితనం నిర్మూలన,కుల వివక్షకు తావులేకుండా చూడటం,ప్రతి పౌరుడి హక్కులను గౌరవించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,బాల్య వివాహాల నివారణపై వివరించారు.
అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,వాటి అర్హతలు, దరఖాస్తు విధానాన్ని వివరించి,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగాయిపల్లి నారాయణరావు, ఉపసర్పంచ్ పాపయ్యాచారి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,పోలీస్ సిబ్బంది వీరస్వామి ,యాదగిరి, గ్రామ నాయకులు కిషన్‌రావు,నరసింహారావు, నరేందర్, రాంలు, సంతోష్, నరసింహులు,భాషయ్య, రామచంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు 'డిమాండ్ల దినోత్సవం' విజయవంతం చేయాలి



మన మీ వార్త సెప్టెంబర్ 30వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్సవం'ను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరు సాయిరాం కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డులు, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్ల వెంకటరమణ, టీయూ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పి.వి. మదన్ మోహన్, తోట సుధాకర్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కంకణాల సంతోష్, వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య , బొల్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఆర్డిఓ విజయకుమారి మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పేద ప్రజలకు టు బిహెచ్ కే లక్కీడ్రా ద్వారా ఎంపిక



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 30.** బోధన్ పట్టణంలోని 18వ.వార్డుకు చెందిన గీతపెద్ద శివలింగం అనే లబ్ధిదారునికి టు బిహెచ్ కే ఇల్లు మంజూరు అయినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారికి మరి మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మా లాంటి నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇచ్చినందుకు మా కుటుంబ సభ్యులం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి పాదాభివందనం చేస్తున్నామ్
మరియు 18. వార్డ్ కౌన్సిలర్ గారికి తెలియజేస్తున్నాను

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు

ఆర్డీవో విజయ కుమారి మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల డ్రా ఎంపిక..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 30.** బోధన్ పట్టణంలో అధికారుల సమక్షంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, హౌసింగ్ ఈఈ మరియు కౌన్సిలర్ల పర్యవేక్షణలో వార్డుల వారీగా లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొత్తం 384 ఇళ్లకు గాను ప్రస్తుతం 294 ఇళ్లకు మాత్రమే డ్రా నిర్వహించగా, ఇందులో ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం, మైనార్టీలకు 12 శాతం మరియు ఇతరులకు 65 శాతం చొప్పున రిజర్వేషన్ నిబంధనల ప్రకారం కేటాయింపులు చేపట్టారు. ఇక మిగిలిన ఇళ్లను మున్సిపల్ కార్మికులతో పాటు జాతీయ రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితుల కోసం రిజర్వ్‌లో ఉంచినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## భూపతి రెడ్డి.. ఎవరి చెవుల్లో పువ్వు పెడుతున్నావు

అర్సపల్లి ఆర్ వోబికి 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులే
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రం ద్వారా బిల్లులు విడుదల చేసి కేంద్ర ప్రభుత్వానికి బిల్లులు రైజ్ చేసిన 48 -72 గంటల్లో కేంద్రం నుంచి నిధులు విడుదల అవుతాయని, నిన్న విడుదలైన రూ.14.77 కోట్లలో రూ.13.65 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులేనని ఎవరి చేవిలో పువ్వులు పెడుతున్నావని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిల్లుల విడుదల కోసం రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను పలుమార్లు నేను కోరానని ఎంపీ అర్వింద్ అన్నారు. మాధవ్ నగర్ ఆర్ వోబివిషయంలో రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు నిధులకు పరిపాలనా అనుమతులు ఎవరు ఇప్పించాలి భూపతిరెడ్డి ఇప్పిస్తావా? లేదా? అనుమతులు రాకపోతే ఆర్ వోబి రెండో వైపు కాంట్రాక్టర్ పనులు కొనసాగించే పరిస్థితి లేదన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకురావాలో మాకు తెలుసు. మాకు సలహాలు అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పని రాష్ట్ర ప్రభుత్వం చేయాలని, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పరిపాలనా అనుమతులను వెంటనే ఇప్పించాలని అన్నారు. అనుమతులు ఇవ్వకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున పోరుబాట చేపడతామని, మాధవ్ నగర్ ఆర్ వోబి పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా పుట్టశ్రీనివాస్ గౌడ్




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పుట్ట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన పుట్ట శ్రీనివాస్ గౌడ్ బీజేపీలో సీనియర్ నాయకులుగా ఉన్నారు. గతంలో వివిధ పదవులు నిర్వహించిన శ్రీనివాస్ గౌడ్ కు ఓబీసీ మోర్చాలో ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి, ఎంపీ అర్వింద్ ధర్మపురికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ కు, బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతుల సమస్యలపై పలు తీర్మానాలు



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 30** ముప్కాల్ మండలం రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో అధ్యక్షులు కోమటిశెట్టి గంగాధర్, జాక్క రాజేశ్వర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సంఘ కార్యదర్శులు రైతులకు చదివి వినిపించారు. సంఘం జమా-ఖర్చులు, ఆదాయ-వ్యయ వివరాలను సభలో వెల్లడించారు. అనంతరం రైతుల సమస్యలు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కొత్త ఎరువుల యాప్ రైతులకు, సొసైటీ సిబ్బందికి కష్టతరంగా ఉందని, దాని స్థానంలో గతంలో వినియోగించిన యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేపట్టాలని తీర్మానించారు. అలాగే ఎకరానికి ప్రస్తుతం కేటాయిస్తున్న రెండు యూరియా బస్తాలు సరిపోవడం లేదని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో రెండు బస్తాలు అందించాలని కోరారు. యూరియా రవాణా ఛార్జీలను తొలగించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం తప్పనిసరిగా బోనస్ అందించాలని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ కోమటిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# ప్రపంచ శాంతిపైనా ఫోకస్!

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రోజు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్– అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో జరుగుతున్న పురోగతిని ఇరువురు నేతలు సమీక్షించారు. ఈ సంభాషణలో ముఖ్యంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధనం, అత్యంత కీలకమైన సాంకేతికతలు తదితర రంగాల్లో పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన సహకారంపై చర్చించారు. ఇదే సమయంలో ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచంలో శాంతి భద్రతల్ని పెంపొందించడానికి జరుగుతున్న ప్రయత్నాలపై మోదీ– ట్రంప్ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ట్రంప్‌తో ఫోన్ కాల్ గురించి ప్రధాని మోదీ స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫలవంతమైన సంభాషణ జరిగింది. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, క్రిటికల్ టెక్నాలజీతో పాటు పరస్పర ప్రయోజనాలు ఉన్న అనేక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించాం. మా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కలిసి పనిచేయాలని నిర్ణయించాం."

ట్రంప్– మోదీ సంభాషణ గురించి భారత ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం భారత్– అమెరికా సంబంధాల్ని మరింత విస్తృతం చేయడంపైనే ప్రధానంగా చర్చ సాగింది. వాణిజ్య సంబంధాలు, రక్షణ భాగస్వామ్యం, క్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై సహకారాన్ని సమీక్షించినట్లు వెల్లడించింది. భారత్ అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (కాంప్రెహెన్సివ్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్) మరింత బలోపేతం చేసి, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం సంప్రదింపుల్ని




కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయని పీఎంఓ తన ప్రకటనలో పేర్కొంది.

### ట్రేడ్ డీల్ కోసం చర్చలు

భారత్– అమెరికా మధ్య ఇప్పటివరకు పూర్తి స్థాయిలో వాణిజ్య ఒప్పందం కుదరలేదు. పరస్పర ప్రయోజనకరంగా ఉండేలా ట్రేడ్ డీల్‌ను ఖరారు చేసేందుకు పలు దఫాలుగా ఉన్నత స్థాయి అధికారుల మధ్య చర్చలు జరుగుతూనే ఉన్నాయి. భారత్ నుంచి కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలో ప్రతినిధులు అమెరికాకు వెళ్లడం, అక్కడి నుంచి ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం భారత్‌లో పర్యటించి చర్చలు జరపడం ఇలా ఎన్నో జరిగాయి. మరోవైపు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల అమెరికాలో దీని గురించి మాట్లాడారు. వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య దాదాపు అవగాహన ఏర్పడిందని అన్నారు. కొన్ని క్లిష్టమైన నిబంధనలు అడ్డుగా ఉన్నాయని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందం గురించి ప్రధాని మోదీ, అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ మధ్య కూడా చర్చలు సాగుతున్నాయి. కేవలం ద్వైపాక్షిక వేదికల్లోనే కాకుండా బహుపాక్షిక వేదికల్లోనూ ఇరువురు నేతలు భేటీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా కూడా ఫ్రాన్స్‌లో మోదీ, ట్రంప్ సమావేశమయ్యారు. కీలకమైన రక్షణ, ఇంధనం, వాణిజ్యం వంటి రంగాల్లో పురోగతిని సమీక్షించారు.

### అంతర్జాతీయ పరిణామాలపైనా చర్చలు

తాజాగా మోదీ– ట్రంప్ ఫోన్ సంభాషణలో కేవలం భారత్– అమెరికా సంబంధాలే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా వివిధ పరిణామాలు కూడా చర్చకు వచ్చాయి. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు, భౌగోళిక– రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు. ప్రపంచ శాంతి, భద్రత కోసం ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకతను పునరుద్ఘాటించారు. కొంత కాలంగా పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా ఇక్కడ అమెరికా– ఇరాన్ దాడులు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మార్చిలోనే ట్రంప్‌తో జరిగిన ఫోన్ కాల్‌లో పశ్చిమాసియా పరిస్థితులపై మోదీ భారత్ వైఖరిని స్పష్టం చేశారు. ఉద్రిక్తతలను తగ్గించి వీలైనంత త్వరగా శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. మరోవైపు ప్రస్తుతం భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్‌కు కూడా ఇదే చెబుతూ వస్తోంది. ఇదొక్కటే కాదు, రష్యా– ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి కూడా భారత్ ఎప్పటినుంచో శాంతి మంత్రం జపిస్తోంది. ఆగస్టులో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులోనూ (రాజూ) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ అయ్యారు. అప్పుడే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాల్సిన సమయం ఆసన్నమైందని, యుద్ధం మానవాళిని వెనక్కి నెడుతోందని వ్యాఖ్యానించారు.

# ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..

ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ జువీలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్‌కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు.

"అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన




అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవస?థలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్– నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తాం."

ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ–ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన–యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జజుజ జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

"ప్రజల ఓట్లను దోచుకుని, మోసం చేస్తే ఇక ఈ దేశం ఎక్కడికి పోతుంది ఇది మా విన్నపం కాదు, మా డిమాండ్. జ్ఞానేష్ కుమార్‌ను తొలగించకపోతే, ఈ ఆందోళన తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. ఓట్లను దోచుకున్నారు కదా? అసలు ఈవీఎం యంత్రాన్ని ఎందుకు ఉపయోగించారు ఆ శివ ఖన్నా ఎవరు అతను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, అతనికి ఆ సాఫ్ట్‌వేర్ ఎక్కడి నుంచి వచ్చింది ఒక సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసి దాని ద్వారా పూర్తిగా దోచుకున్నారు. వారు ఆ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఈఆర్‌ఓలను పూర్తిగా స్తంభింపజేశారు. మొత్తం వ్యవస్థను ప్రమాదంలో పడేశారు. సీఈసీ ఆ పదవిలో ఒక్క నిమిషం కూడా కొనసాగే అర్హత లేదు. తక్షణమే రాజీనామా చేయాలి. ఆయనతో పాటు ప్రధాని మోదీ కూడా రాజీనామా చేయాలి."

మరోవైపు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సైతం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా మండిపడ్డారు. దేశంలో జీవితకాల సంపూర్ణ చట్టపరమైన రక్షణను అనుభవిస్తున్న ఏకైక పౌరుడు జ్ఞానేష్ కుమార్ అని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు.

# ఎన్నికల సంఘం పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'

కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, అది తీసుకున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువులను దెబ్బతీసేలా ఈసీ వ్యవహరిస్తోందంటూ విపక్షాలు, మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే కీలక ప్రకటన చేశారు. ఈసీ పనితీరుకు నిరసనగా అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ముంబయిలోని చారిత్రక శివాజీ పార్క్ వేదికగా 'జైల్ భరో ఆందోళన్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దుర్వినియోగంపై ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను దీప్కే సమర్థించారు. దేశంలో ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని దిప్కే పేర్కొన్నారు. ఈసీ నియంతృత్వ పోకడలు ఆందోళనకరంగా మారాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు, ఈసీ పనితీరుపై కొన్ని సంవత్సరాలుగా అనుమానాలు వ్యక్తమవుతున్నా సరైన పరిష్కార మార్గం చూపడంలో ఈసీ విఫలమైందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఇప్పటికే సీజేపీ అల్టిమేటం జారీ చేసింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, జనవరి 2025 నాటి ఓటర్ల జాబితాను యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా, 2023లో ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లను సాధించేందుకు సీజేపీ



మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, గాంధీ జయంతి రోజున ఈ నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు ముంబై పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా 'జైల్ భరో ఆందోళన్' చేపట్టి తీరుతామని దిప్కే తేల్చిచెప్పారు. పౌరుల గొంతును అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని దీప్కే హెచ్చరించారు.

### బైకుల్లా– బీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు ప్రదర్శన

ఇదిలా ఉండగా, ఎన్నికల సంఘం ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 4న ముంబయిలో భారీ కవాతను నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ ఠాక్రే, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. బైకల్లాలోని రిచర్డ్సన్ క్రుడాస్ వద్ద ఉదయం ప్రారంభమై, బీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఈవీఎం, ఎన్నికల కమిషన్ పనితీరుపై తమ పార్టీ చాలా సంవత్సరాలుగా ప్రశ్నలు లేవనెత్తుతోందని, అయితే ఇంతవరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ నిరసన ప్రదర్శనలో ఎలాంటి పార్టీ జెండాలను వాడకుండా త్రివర్ణ పతాకాన్ని మాత్రమే చేతబూని పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం ఏ ఒక్క పార్టీకో పరిమితమైనది కాదని, దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంసానికోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా కదలిరావాలని రాజ్ ఠాక్రే పిలుపునిచ్చారు. ఇదే సమయంలో అభిజిత్ దిప్కే తలపెట్టిన 'జైల్ భరో' ఉద్యమానికి తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాగా, ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి కొద్దిరోజుల క్రితం సీజేపీ కీలక హెచ్చరిక జారీ చేసింది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్? రాజీనామా చేయకుంటే జంతర్? మంతర్? వద్ద మరోసారి నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపింది. త్వరలో జరగనున్న అన్ని అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్? చేసింది. 'సర్'ను నిలిపివేసి 2025 ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. సర్‌కు సంబంధించిన ఫైళ్లన్నింటినీ సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆధీనంలో ఉంచాలని కోరింది.

## రబీ పంటల కనీస మద్దతు ధరలు పెంపు

ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల్లో అన్నదాతలకు అండగా నిలుస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రబీ పంటల కనీస మద్దతు ధరను పెంచుతూ ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. రైతులు పండించిన పంటల ఉత్పత్తి వ్యయంపై కనీసం 50శాతం అదనపు లాభం చేకూరేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. తాజా నిర్ణయంతో 2027–28 సీజన్‌కు క్వింటా గోధుమల ధర 25 రూపాయల మేర పెరిగి 2వేల 610 రూపాయలకు చేరింది. "గోధుమల ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రూ. 1,264గా ఉండగా, 2027–28 సంవత్సరానికి మీఎస్పీని దానికి రెట్టింపు కంటే ఎక్కువగా, అంటే క్వింటాలుకు రూ. 2,610గా నిర్ణయించాం. అలాగే, బార్లీ మీఎస్పీని 2026–27లో ఉన్న క్వింటాలుకు రూ. 2,150 నుంచి, 2027–28 రబీ మార్కెటింగ్ సంవత్సరానికి క్వింటాలుకు రూ. 2,286కి పెంచాం. ఇక, పప్పుధాన్యాల విషయానికొస్తే, శనగల మద్దతు ధర క్వింటాలుకు రూ. 5,875 నుంచి రూ. 83 పెరిగి రూ. 5,958కి చేరింది. అదే సమయంలో మసూర్ పప్పు మీఎస్పీ క్వింటాలుకు రూ. 390 పెరిగి రూ. 7,390కి చేరింది." ఇక, నూనె గింజల విషయానికొస్తే ఆవాల మద్దతు ధర క్వింటాలుకు రూ. 6,200 నుంచి రూ. 413 పెరిగి రూ. 6,613కి చేరిందని అశ్వినీ వైష్ణవ్? పేర్కొన్నారు. అలాగే కుసుమల (ఖుటటశ్రీశీషవతీ) ధర గత ఏడాది ఉన్న క్వింటాలుకు రూ. 6,540 నుంచి రూ. 675 పెరిగి రూ. 7,215కి చేరిందన్నారు. 2027–28 మార్కెటింగ్ సంవత్సరంలో 324 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించి రైతులకు చెల్లించే మొత్తం విలువ రూ. 90,962 కోట్లుగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సుల ఆధారంగా, ఉత్పత్తి వ్యయం, 'ఎల్ నినో' ప్రభావంపై ఆందోళనలు, అలాగే అంతర్జాతీయ, దేశీయ ధరల పోకడలను పరిగణనలోకి తీసుకుని ఆరు రకాల రబీ పంటలకు కనీస మద్దతు ధర (మీఎస్పీ)ను వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. 2026–27 పంట సంవత్సరానికి (జులై–జూన్) గోధుమల ఉత్పత్తి లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ 121 మిలియన్ టన్నులుగా నిర్దేశించింది. గోధుమ అనేది ప్రధాన రబీ (శీతాకాలపు) పంట. సాధారణంగా అక్టోబర్‌లో విత్తనాలు చల్లడం, ఏప్రిల్‌లో పంట కోత ప్రారంభమవుతాయి.

### దిల్లీలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

ఇక దిల్లీలో ట్రాఫిక్ కష్టాలను తెరదించేందుకు ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ ట్రాఫిక్ నిర్వహణ సిస్టమ్‌ను అమల్లోకి తేనున్నట్లు అశ్విని వైష్ణవ్ వివరించారు. రూ. 1,789.52 కోట్ల అంచనా వ్యయంతో దిల్లీ పోలీసులు ప్రతిపాదించిన ఐటీఎంఎస్ ప్రాజెక్టును అమలుకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్ట్ 42 గుర్తించిన ట్రాఫిక్ కారిడార్లను కవర్ చేస్తుంది. దీనిని 24 నెలల వ్యవధిలో మూడు దశల్లో అమలు చేస్తారు, ఆ తర్వాత ఐదేళ్లపాటు ఆపరేషన్, నిర్వహణ ఉంటుంది. దేశంలో కొత్త క్రిమినల్ చట్టం దీటూగా అమల్లోకి వచ్చాక కేసుల విచారణ అనూహ్యంగా వేగవంతమైందని తెలిపారు. ఇటీవల ఓ హత్య కేసులో కేవలం ఎనిమిది రోజుల్లోనే న్యాయస్థానం తీర్పు వెలువరించడం ఈ చట్టం పటిష్టతకు నిదర్శనమని స్పష్టం చేశారు.

### గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశకు కేబినెట్ ఆమోదం

దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాన్ని పరుగులు పెట్టించేందుకు ఏకంగా లక్షా 86 వేలకోట్లతో గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశకు కేబినెట్ మార్గం సుగమం చేసింది. 2030 నాటికి 500 +ఔ పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని సాధించాలనే భారతదేశ లక్ష్యానికి ఇది ఎంతో కీలకంగా మారనుంది. దీని వల్ల దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య 135 +ఔ వరకు పునరుత్పాదక శక్తిని తరలించడానికి వీలుగా రాష్ట్ర–స్థాయి విద్యుత్ ప్రసార వ్యవస్థను (×ఊూ) బలోపేతం చేస్తుంది. పీఎం ధార కింద గ్రిడ్, స్మార్ట్‌గ్రిడ్ మౌలికసదుపాయాల్ని మెరుగుపర్చడంతోపాటు అత్యాధునిక బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా ఇంధన సరఫరాకు చర్యలు చేపట్టనున్నారు.

## రష్యా సైన్యంలో చేరొద్దు..
## అది చాలా ప్రమాదకరం!

రష్యా సైన్యంలో చేరడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని భారత ప్రభుత్వం తన పౌరులను మరోసారి గట్టిగా హెచ్చరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గత రెండేళ్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, కొందరు భారతీయులు రష్యా సైన్యంలో చేరుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో కొందరు స్వచ్ఛందంగా రష్యా సైన్యంలో చేరి, ఆ తర్వాత సమస్యలు ఎదురైనప్పుడు భారత ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని వివరించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే ధోరణి అని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం ప్రోత్సహించబోదని స్పష్టం చేసింది. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కొందరు భారతీయులు తమ భారత పౌరసత్వాన్ని వదులుకుని, రష్యా పాస్‌పోర్ట్ పొంది మరీ అక్కడి సైన్యంలో చేరుతున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యల వల్ల తలెత్తే ప్రాణాపాయ పరిస్థితులను పౌరులు గమనించాలని హితవు పలికింది. అనధికారిక ఏజెంట్లు, కొన్ని సంస్థలు సైతం అక్రమంగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నాయని, ఇటువంటి ఉద్యోగ ఆఫర్ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పౌరులకు విజ్ఞప్తి చేసింది. రష్యా సైన్యంలో ఉన్న భారతీయుల భద్రతతో పాటు, వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు 139 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి రప్పించామని, మిగిలిన సుమారు రెండు డజన్ల మందిని కూడా రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ వెల్లడించింది.

## మిస్ గ్లోబ్ ఇండియాగా
## జైపూర్ సుందరి నిహారిక రాథోడ్
## అంతర్జాతీయ పోటీల్లో భారత్ నుంచి పోటీకి సై!

పింక్ సిటీ జైపూర్‌కు చెందిన నిహారిక రాథోడ్ ప్రతిష్టాత్మక 'ది మిస్ గ్లోబ్ ఇండియా' కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘనత సాధించడం ద్వారా అంతర్జాతీయ పోటీలకు ఆమె అర్హత సాధించారు. వచ్చే నెలలో జరగబోయే 'ది మిస్ గ్లోబ్' పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇంకా ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో రాజస్థాన్ నుంచి పోటీపడుతున్న తొలి కంటెస్టెంట్ నిహారికనే కావడం విశేషం. ఇప్పటివరకు రాజస్థాన్ నుంచి ఒక్కరు కూడా ఈ పోటీల్లో పాల్గొనలేదు. ఇప్పుడు థాయిలాండ్ పుకెట్ వేదికగా త్వరలో జరగనున్న అంతర్జాతీయ ది మిస్ గ్లోబ్ అందాల పోటీల్లో నిహారిక వివిధ దేశాల నుంచి వచ్చే మోడళ్లతో పోటీ పడనున్నారు. నిహారిక విషయానికి వస్తే ప్రస్తుతం ఈమె జైపూర్ నేషనల్ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ (ఆనర్స్) మొదటి సంవత్సరం చదువుతున్నారు. చదువులో రాణిస్తూనే మరోవైపు మోడలింగ్, ఫ్యాషన్ రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ క్రమంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె తండ్రి అజిత్ సింగ్ రాథోడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా, తల్లి మీనాక్షి రాథోడ్ గృహిణి. గతంలో నిహారిక మిస్ రాజస్థాన్ పోటీల్లో కూడా పార్టిసిపేట్ చేశారు. అయితే అప్పుడు ఆమె కాలికి తీవ్ర గాయమై విజేతగా నిలవలేకపోయారు. అయినప్పటికీ ఏ మాత్రం నిరాశ, నిస్పృహలకు లోనవకుండా తనను తాను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగారు. ఇక మిస్ ఫ్యూజన్ ఇండియా ప్లాట్‌ఫామ్ ద్వారా నిహారికకు ది మిస్ గ్లోబ్ ఇండియా కిరీటం దక్కింది. దేశవ్యాప్తంగా ఉన్న ఎందరో ప్రతిభావంతుల్ని దాటుకొని ఆమె విజేతగా నిలిచారు. బుధవారం రోజు (2026, సెప్టెంబర్ 30) నిర్వాహకులు దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ది మిస్ గ్లోబ్ ఇండియా, మిస్ ఓషన్ ఇండియా, మిస్ ప్లానెట్ ఇండియా కిరీటాలను అందజేసినట్లు మిస్ ఫ్యూజన్ ఇండియా ఫౌండర్, నిహారిక మెంటర్ యోగేష్ మిశ్రా వెల్లడించారు. 2024లో సీఎం సౌమ్య, అంతకుముందు 2022లో అర్షియా సరీన్ ఈ మిస్ గ్లోబ్ ఇండియా పోటీల్లో విజేతలుగా నిలిచారు. ఇప్పుడు థాయిలాండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ అందాల పోటీల్లో పాల్గొనేందుకు నిహారిక సిద్ధమవుతున్నారు. ఇందుకోసం జైపూర్‌లో ఆమెకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. నేషనల్ కాస్ట్యూమ్, ఈవినింగ్ గౌన్ రౌండ్ల కోసం జైపూర్‌కు చెందిన ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు ఆమె కోసం భారతీయ సంస్కృతి, రాజస్థానీ సంప్రదాయాలతో ఆధునిక ఫ్యాషన్‌ను ప్రతిబింబించేలా ప్రత్యేక దుస్తులను డిజైన్ చేస్తున్నారు.

# సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

సాయం చేయలేదని, ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం మీ గురించి ఆలోచన చేసిందా? ప్రజలను రేవంత్ అడిగారు. కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని ఉద్యమానికి ఊపిరి పోసింది కరీంనగర్ జిల్లా కాదా? ప్రశ్నించారు. 2009లో కరీంనగర్‌ను వదిలి పాలమూరుకు ఎందుకు వలస వచ్చారని, కరీంనగర్ ప్రజలను కేసీఆర్ వంచించి, మోసగించారని నిలదీశారు. మానేరు వాగులో గోయ్యి తీసి పాతి పెడతామంటే కేసీఆర్ పాలమూరుకు పారిపోయి వచ్చారని, అక్కడ కేసీఆర్‌ను గెలిపిస్తే రాష్ట్రం వచ్చాక మమ్మల్ని వంచించారని తెలిపారు. మమ్మల్ని కృష్ణా నదిలో ముంచి గజ్వేల్‌కు పారిపోయి వచ్చారని, మా వలసలు, ఆత్మహత్యలు ఆగలేదని, మా జీవితాల్లో వెలుగు రాలేదని వెల్లడించారు. రాష్ట్రంలో సంపన్న కుటుంబంగా రూ.లక్ష కోట్ల ఆస్తులు సంపాదించారని, ఎన్ని బాత్రూమ్‌లు, చిప్పలు కడిగితే రూ.లక్ష కోట్ల ఆస్తులు వస్తాయని విరుచుకుపడ్డారు. "సిరిసిల్ల గడిల మీద గురిపెడదాం. ఫిరంగులమై పేలుదాం. సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం ఇదే మన ప్రతిజ్ఞ. రాబోయే ఎన్నికల్లో పద్మశాలి బిడ్డను మండలికి పంపాలి. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. గతంలో కవిత ఓడితే వెంటనే కేసీఆర్ మండలి సభ్యురాలిని చేశారు. నేను సీఎం అయితే తెలంగాణ కోసం పోరాడిన విజయశాంతిని మండలి సభ్యురాలిని చేశా. కుటుంబ పాలన కావాలా? అధికార దర్పం కావాలా? ఆలోచించాలి. నాటి జోడీ వైఎస్, డీఎస్ అయితే ఈనాటి జోడీ రేవంత్, మహేశ్. రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాం"

**రామయ్యకూ శఠగోపం పెట్టిన వ్యక్తి కేసీఆర్**

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారని, కేసీఆర్ బంధువులైన రవీందర్‌రావు, సంతోష్‌రావు మానేరు ఇసుక దొంగలని సీఎం విమర్శించారు. మానేరు ఇసుక కొల్లగొట్టి రవీందర్‌రావు, సంతోష్‌రావు, కేటీఆర్ వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి మానేరు బాధితుల్లో రవీందర్, సంతోష్, సౌమ్య పేర్లు పెట్టారని, ముంపు బాధితుల ప్యాకేజీ కోసం ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టారని, ముంపులో కొంప పోయిన సంతోష్‌రావు రూ.10 వేల కోట్లు ఎలా సంపాదించారని తెలిపారు. ఒకరు గోదావరి జలాలు, మరొకరు మానేరు ఇసుక కొల్లగొట్టారని, మరొకరు హైదరాబాద్‌లో ఆంధ్రా వాళ్లతో జతకట్టి వ్యాపారాల్లో వాటా తీసుకుంటారని అన్నారు. వేములవాడ శివయ్య, భద్రాద్రి రామయ్యకూ శఠగోపం పెట్టిన వ్యక్తి కేసీఆర్ ఒక్కరేనని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్లకు రూ.2,234 కోట్లు ఖర్చు చేశారని, రెండున్నరేళ్లలో సిరిసిల్ల జిల్లాకు రూ.1,731 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం**

కరీంనగర్ పర్యటన అనంతరం హెలికాప్టర్‌లో సిరిసిల్లకు చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ప్రభుత్వ కళాశాల మైదానికి చేరుకున్నారు. అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకుని రాజ్యాంగ నిర్మాతకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి నేతన్న చౌక్ మీదుగా ర్యాలీగా సభాస్థలి పాదం కలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎలాంటి అలుపూ లేకుండా మూడుకిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. సామాన్య కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వడివడిగా అడుగులూ వేస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో ఎనలేని ఉత్సాహం నింపారు. మూడు కిలోమీటర్లు నడుస్తూ రగుడు బైపాస్ రంగినేని ట్రస్ట్ పక్కన ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

బహిరంగ సభాస్థలి వద్దే రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. సిరిసిల్లలో నూతనంగా మంజూరైన నేత బజారు, రూ.5 కోట్లతో పెద్దూరులో నిర్మించనున్న ఇందిరా మహిళా శక్తి భవన్, రూ.15 కోట్లతో రెండు =ఇూ, 4 తహశీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన, రూ.16 కోట్లతో కొనరావుపేట, సిరిసిల్లలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం, రూ.99 కోట్లతో వేములవాడ ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. 200 కోట్లతో సిరిసిల్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.10 కోట్లతో రుద్రంగిలో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి శ్రీకారం చుట్టారు

# నిరాశ మిగిల్చిన 'నైరుతి'

-మొదటిపేజీ తరువాయి



జూన్, జులై నెలల్లో వానలు పూర్తిగా మొహం చాటేశాయి. తర్వాత ఆగస్టు, సెప్టెంబరులో కొంత ఫర్వాలేదు అనిపించినప్పటికీ వానకు, వానకు మధ్య అంతరాయం పెరగడంతో కురిసిన చినుకులు పంట అవసరాలకు మిగలకుండా పోయాయి. చెరువులపై ఆధారపడి చేస్తున్న సాగు భూములు పూర్తిగా నిలిచిపోయాయి. మరోవైపు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు నిండకపోవడంతో ఈ సంవత్సరం సాగునీటి విడుదల చేయలేదు.

**పంట సాగులో జాప్యం**

ఈ సంవత్సరం వానలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య అంతరాల కారణంగా పంట సాగులో రైతులు భిన్నమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నారు. తెలంగాణలోని అనేక జిల్లాల్లోని రైతులు నారు పోసి సుమారు నెలకు పైగా వేచి చూశారు. కొన్నిచోట్ల రెండు, మూడుసార్లు నార్లు పోసుకున్నారు. అనేక మందికి ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే ఆరుతడి పంటలు సాగు చేసుకున్న రైతులు మాత్రం కొంతమేర ఒడ్డున పడ్డారు.

**రాష్ట్రంలో జలాశయాల పరిస్థితి ఇలా**

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో గోదావరి, కృష్ణ బేసిన్లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని చెరువులు, జలాశయాల నిల్వ సామర్థ్యం 1059.3 టీఎంసీలు కాగా ప్రస్తుతం 532.91 టీఎంసీలు అంటే 49.46% మాత్రమే ఉన్నాయని స్పష్టమవుతోంది. మరోవైపు చెరువులు వట్టిపోయాయి. రాష్ట్రంలోని మొత్తం చెరువుల సామర్థ్యం 253.8 టీఎంసీలు కాగా నిల్వ సామర్థ్యానికి 94.3 టీఎంసీలు (37.16%) మాత్రమే నిల్వలున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని 6,477 చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. 6,467 చెరువుల్లో 0% నుంచి 25% వరకు నీరుండగా, 4733 చెరువుల్లో కేవలం 25 నుంచి 50% మేర నీరుంది.

**వర్షం కురిసింది కేవలం 61 రోజులే**

వర్షాకాలంలో జూన్ నుంచి సెప్టెంబరు 29 వరకు 121 రోజుల్లో రాష్ట్రంలో సగటున వర్షం కురిసింది కేవలం 61 రోజులే. అయితే తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 18 జిల్లాలలో తీవ్రమైన లోటు వర్షపాతం నమోదైంది. అతి తక్కువగా జోగులాంబ గద్వాల జిల్లాలో 22 రోజులు మాత్రమే వర్షాలు కురిశాయి. ఇక్కడ 40% లోటు నమోదైంది. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.

**327 మండలాల్లో డ్రైస్పెల్స్**

వానకు, వానకు మధ్య అంతరాన్ని డ్రైస్పెల్ అంటారు. కనిష్ఠంగా మూడు నుంచి నాలుగు వారాల పాటు వర్షపాతం నమోదు కాకపోతే ఒక డ్రైస్పెల్‌గా చెప్పవచ్చు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాలకు 16 డ్రైస్పెల్స్ నమోదయ్యాయి. పది ప్రాంతాల్లో ఒక్కో డ్రైస్పెల్? నమోదైంది. ఆరు మండలాల్లో రెండేసి నమోదయ్యాయి. ఈ తరహాలోనే ఖమ్మంలో 21 మండలాలకు 17 మండలాల్లో, ఆదిలాబాద్‌లో 21 మండలాలకు 16 , వనపర్తిలో 15 మండలాలకు 11, నారాయణపేటలో 13 మండలాలకు 10 మండలాల్లో డ్రైస్పెల్స్ నమోదయ్యాయి. అయితే అత్యధికంగా వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్?నగర్? జిల్లాల్లో ఒక్కొక్క మండలంలో నాలుగు చొప్పున డ్రైస్పెల్స్? నమోదయ్యాయి. నల్గొండలోని 3 మండలాల్లో, వికారాబాద్?, సూర్యాపేట జిల్లాలో రెండేసి మండలాల్లో అత్యధికంగా 3 చొప్పున డ్రైస్పెల్స్? నమోదయ్యాయి.

# అమెరికాకు నో చెబుతున్న న్యూ ట్రెండ్




హైదరాబాద్ : ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓఎస్.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో ఓఎస్ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది. ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు. విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది. ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు. ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి. విదేశీ విద్య కోసం భారీ రిస్క్ తీసుకోవడం కంటే.. ముందుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవడానికే కొత్త తరం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

## ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులే

-మొదటిపేజీ తరువాయి

సముదాయం ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులే సేవలందిస్తున్నారు అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందనన్న సీఎం, ఇంకా సమస్యలున్నాయని ప్రజలకు సేవలందిస్తూనే సమస్యలు పరిష్కరించుకోవాలని ఉద్యోగులను ఆదేశించారు. 10.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులే 4 కోట్ల ప్రజలకు సేవలందిస్తున్నారని, మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని అని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడు పేరు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగుల వల్లేనని స్పష్టం చేశారు. సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పని చేయట్లేదంటారని, ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులేనని వెల్లడించారు.

"అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్ల కేంద్ర నిధులు సాధించుకున్నాం. కేంద్రం సహకరిస్తే అభినందించడానికి సీఎంగా నాకు శషభిషలు లేవు. ఎన్నికలు వచ్చినప్పుడే మాకు రాజకీయాలు అప్పుడే ప్రత్యర్థులం. మిగతా సమయాల్లో రాష్ట్రం, కేంద్రం సహకరించుకునే ధోరణి ఉండాలి. కేంద్రం, రాష్ట్ర సంబంధాల మెరుగుకు నిరంతరం ప్రయత్నం చేస్తాం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించి ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు ఇవ్వాలి. వందల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించినా కేంద్రం అనుమతులు ఇవ్వకపోతే నిష్ఫలం. సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే. ఆరు నెలల్లో 170 ఎకరాల కంటోన్మెంట్ రోడ్‌లో కేంద్రం అనుమతి ఇచ్చింది. బేగంపేట రన్‌వే కింద నుంచి టన్నెల్ ద్వారా రోడ్డు మంజూరు చేశారు. ఏడాదిలోపు ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి వస్తుంది" రేవంత్ రెడ్డి పర్యటనలో కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, పొంగులేటి, తుమ్మల, అడ్లూరి లక్ష్మణ్?, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్?లు హాజరయ్యారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

-మొదటిపేజీ తరువాయి

యజమాని మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా ఇచ్చే ఈ పథకాన్ని వచ్చే నెల 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం**

పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది.

**కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

## సిరిసిల్లలో రేవంత్ రెడ్డి సభ..

## జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ అరెస్టు మొదలయ్యాయి. జిల్లాలో బుధవారం సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ యూత్ , మాజీ సర్పంచ్‌లను సైతం తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు వినూత్న నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్లోనే పండ్లు తోముకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తీరుకు, అక్రమ అరెస్టు నిరసన గా ఆందోళన చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తూ సిరిసిల్లలో కేటీఆర్ పై కక్షతో సభ పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో వస్తున్న రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలు సిరిసిల్ల సభలో అమలు చేస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లాలోని సమస్యలను, సిరిసిల్ల అభివృద్ధికి మూడేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. 8000 ఎకరాలు కబ్జాకు గురయ్యాయని, 2400 ఎకరాల భూమిని రికవరీ చేశామని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభలో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బుద్ధి తెచ్చుకొని కనీసం మీ కొడంగల్ లోనైనా అభివృద్ధి చేసుకోవాలని హితువు పలికారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ట్రంప్ కొత్త పేరు..

**ఏఐకి బదులు 'సూపర్ ఇంటెలిజెన్స్' పదాన్ని వాడనున్న అమెరికా**

**ఈ పదాన్నే అధికారికంగా ఉపయోగించాలని ట్రంప్ ఆదేశాలు**

**వైట్‌హౌస్‌లో టెక్ దిగ్గజాలతో సమావేశంలో కీలక ప్రకటన**

ఇంటర్నెట్ ఆవిష్కరణ కన్నా ఇది పెద్ద విప్లవమని వ్యాఖ్యఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అధికారికంగా వినియోగించే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) అనే పదం స్థానంలో ఇకపై 'సూపర్ ఇంటెలిజెన్స్' (ఎస్ఐ) అనే పదాన్ని వాడనున్నట్లు ఆయన ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ఎలాన్ మస్క్, సుందర్ పిచాయ్, జెన్సన్ హువాంగ్ వంటి టెక్ దిగ్గజాలతో నిర్వహించిన విందు సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఆర్టిఫిషియల్' అనే పదం ఈ సాంకేతికత యొక్క అసలు సామర్థ్యాన్ని తక్కువ చేసి చూపుతోందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు మరియు ప్రకటనల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదాన్ని వినియోగించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ సాంకేతికత ప్రపంచంపై, ముఖ్యంగా అమెరికాపై పెను ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు."ఇది ఇంటర్నెట్ ఆవిష్కరణ కంటే గొప్పది. ఇంతటి విప్లవాత్మక సాంకేతికతను మనం గతంలో ఎప్పుడూ చూడలేదు. టెక్నాలజీ రంగంలో అమెరికా అద్భుతమైన పురోగతి సాధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మానవాళి సంక్షేమానికి ఈ టెక్నాలజీని ఉపయోగించాలని ఆశిస్తున్నామని, ఒకవేళ ఇది అదుపుతప్పితే ప్రభుత్వం కచ్చితంగా జోక్యం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, సాంకేతికంగా మానవ మేధస్సును అన్ని రంగాల్లో మించిపోయే సామర్థ్యమున్న 'సూపర్ ఇంటెలిజెన్స్' ఇంకా అందుబాటులోకి రాలేదని, ప్రస్తుతం ఉన్నది కేవలం ఏఐ మాత్రమేనని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సూర్యాపేట జిల్లాలో బస్సు బోల్తా

సూర్యాపేట-ఖమ్మం హైవేపై మోతె మండలం హుస్సేనాబాద్ వద్ద ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఈ బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**కరీంనగర్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలోని శంకరపట్నం మండలం అంబాలపూర్ క్రాస్ వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు.

# బిజినెస్

## కేంద్రం కీలక నిర్ణయం... చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం




చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల (+-ంవఎం) రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.

## వండర్‌ఫుల్‌గా వర్క్‌ప్లేస్‌లు.. హ్యాపీ స్పేసెస్ ఇండియాకు పదేళ్లు

ముంబై: హ్యాపీ స్పేసెస్ ఇండియా డిజైన్ స్టూడియో.. దేశవ్యాప్తంగా తన ప్రత్యేకత చాటుకుంటున్నది. ఎన్నో సంస్థలకు వర్క్‌ప్లేస్‌లను అందంగా రూపొందించిన ఆ సంస్థకు ఇప్పుడు పదేళ్లు నిండాయి. వివిధ రకాల కంపెనీలను ఆకర్షణీయంగా మార్చిన ఘనత ఆ కంపెనీకి దక్కుతోంది. పని ప్రదేశాలను కొత్త అందాలతో తీర్చిదిద్దతూ.. ఆయా కంపెనీ ఉద్యోగుల్లో తమ కళాత్మక సందేశాలతో ఉత్తేజాన్ని నింపుతోంది. సుమారు 16 నగరాల్లోని దాదాపు 2.5 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలోని వర్క్‌ప్లేస్‌లను సుందరీకరణ చేసింది ఆ సంస్థ. ఎన్నో ప్రఖ్యాత కంపెనీలకు వర్క్‌ప్లేస్‌లను డిజైన్ చేసింది హ్యాపీ స్పేసెస్ ఇండియా. టాటా కెమికల్స్, రోల్స్ రాయ్స్, డీ బీర్స్, క్రిసెల్, జైడస్, గోద్రేజ్, ఆంబిట్, ఎస్కేఎఫ్, గ్రీవ్స్ కాటన్, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఆమ్‌డాకస్, బ్రిడ్జ్‌స్టోన్ లాంటి కంపెనీలు హ్యాపీ స్పేసెస్ ఇండియా డిజైన్ చేసిన వర్క్‌ప్లేస్‌లనే వాడుతున్నాయి. హ్యాపీ స్పేసెస్ ఇండియా డిజైన్ స్టూడియోను ఎలిగ్జిర్ ఇంటిగ్రేటెడ్ బ్రాండ్‌కామ్ స్థాపించింది. 2016లో గణేశ్ గడ్కే ఆ సంస్థను స్థాపించారు. కో ఫౌండర్‌గా పల్లవి గడ్కే కొనసాగుతున్నారు.

## ఏటీఎం లావాదేవీల నుంచి ఎల్పీజీ సబ్సిడీ వరకు..

# అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్

**అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న పలు ఆర్థిక మార్పులు**

**రూ.2000 దాటిన వ్యాపార యూపీఐ లావాదేవీలపై కొత్త ఫ్రేమ్‌వర్క్**

**సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్ కోసం బయోమెట్రిక్ ఆధార్ తప్పనిసరి**

**ఎస్‌బీఐ శాలరీ ఖాతాదారులకు ఏటీఎం ఉచిత లావాదేవీల పరిమితిలో కోత**

**పన్ను చెల్లింపుదారులకు గడువు పొడిగించిన సీబీడీటీ**



అక్టోబర్ నెల గురువారం నుంచి ప్రారంభం కానుండగా, సామాన్యుల ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపే పలు కీలక నిబంధనలు అమల్లోకి రానున్నాయి. బ్యాంకింగ్, పన్నులు, పొదుపు పథకాలు, వంటగ్యాస్ వంటి అనేక రంగాల్లో ఈ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులు, పన్ను చెల్లింపుదారులు ఈ కొత్త నియమాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం.

**యూపీఐ, పన్నుల విధానాల్లో మార్పులు**

ఈ మార్పులలో ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)కి సంబంధించి కొత్త నిబంధన అమల్లోకి వస్తోంది. రూ.2,000 మించిన వ్యాపార (మర్చంట్) లావాదేవీలపై కొత్త 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) ఫ్రేమ్‌వర్క్‌ను వర్తింపజేయనున్నారు. అయితే, ఈ ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేయబోరని, వ్యక్తిగత లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని స్పష్టతనిచ్చారు. మరోవైపు, పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఊరట కల్పించింది. 2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి గాను, ట్యాక్స్ ఆడిట్ రిపోర్ట్ దాఖలు గడువును అక్టోబర్ 21కి, ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) ఫైలింగ్ గడువును నవంబర్ 21కి పొడిగించింది.

**ఎల్పీజీ, ఎస్‌బీఐ ఏటీఎం నిబంధనలు**

గృహ వినియోగదారులకు సంబంధించి ఎల్పీజీ సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పు రాబోతోంది. అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ ధరపై గ్యాస్ సిలిండర్ పొందాలంటే తప్పనిసరిగా బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేయని వారు మార్కెట్ ధరకు సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కూడా తన నిబంధనలను సవరించింది. శాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో అందించే నెలవారీ ఉచిత లావాదేవీల సంఖ్యను 10 నుంచి 5కి తగ్గించింది. ఈ పరిమితి ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు రెండింటికీ వర్తిస్తుంది. 'బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్' (బీఎస్‌బీడీ) ఖాతాలకు నెలకు నాలుగు ఉచిత నగదు విత్‌డ్రాలు కొనసాగుతాయి. ఆ తర్వాత చేసే ప్రతి విత్‌డ్రాపై రూ.15తో పాటు జీఎస్‌టీ విధిస్తారు.

**ఇతర కీలక మార్పులు**

వీటితో పాటు, ప్రవాస భారతీయుల నుంచి ఆస్తులు కొనుగోలు చేసేవారు టీడీఎస్ కోసం ప్రత్యేకంగా టాన్ బదులు పాన్ ఉపయోగించుకోవచ్చు. 'నేషనల్ పెన్షన్ సిస్టమ్' (ఎన్‌పీఎస్)లో కొత్తగా చేరేవారికి రూ.200 ఆన్‌బోర్డింగ్ ఛార్జీ అమల్లోకి వస్తుంది. కాగా, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం అక్టోబర్ 5 నుంచి 7 వరకు జరగనుంది. వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని అక్టోబర్ 7న ప్రకటించనున్నారు. గత సమావేశంలో రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచిన విషయం తెలిసిందే.

## నో 'నో యూపీఐ డే'.. అక్టోబర్ 2న ఎప్పట్లాగే యూపీఐ సేవలు..!

యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టతలపెట్టిన 'నో యూపీఐ డే' రద్దయ్యింది. వ్యాపార సంఘాలు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000 కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్




చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని ఆ ప్రతినిధి బృందం కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దాంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.

## నాలుగొందలు సరిపోలె..

# గిల్ డబుల్ సెంచరీతో టీమిండియా అలవోక విజయం..!

గువాహటిలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) రికార్డు డబుల్ సెంచరీతో రెచ్చిపోయాడు. వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) శతకంతో కదంతొక్కగా.. సారథి గిల్ ద్విశతకంతో విరచుకుపడ్డాడు. విండీస్ బౌలర్లకు వణుకుపుట్టిస్తూ బౌండరీలతో చెలరేగిన అతడితో రుతురాజ్ గైక్వాడ్(31 నాటౌట్) ఆఖరి దాకా నిలబడ్డాడు. కొండంత లక్ష్యాన్ని కరిగించి.. 8 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెస్టిండీస్‌తో మూడు వన్డేలసిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన టీమిండియా రెండో మ్యాచ్‌లో రికార్డు లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. టాపార్డర్‌లో ముగ్గురు సెంచరీలో భారత్‌కు 406 పరుగులతో సవాల్ విసిరిన విండీస్ బౌలర్ల వైఫల్యంతో కంగుతిన్నది. రికార్డు ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) బ్యాట్ ఝులిపిస్తూ శతకంతో మెరవగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) శివతాండవం చేశాడనుకో. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపిన గిల్, హిట్‌మ్యాన్ తొలి వికెట్‌కు ఏకంగా 255 పరుగులతో గెలుపు పునాది వేశారు. ఈ ఫార్మాట్లో 35వ శతకం తర్వాత రోహిత్ ఔటయ్యాక విరాట్ కోహ్లీ(29 నాటౌట్)తో ఇన్నింగ్స్ నిర్మించిన సారథి.. వన్డేల్లో రెండో డబుల్ సెంచరీ సాధించాడు. 117 బంతుల్లోనే రెండో ద్విశతకం సాధించిన అతడు.. ఇషాన్ కిషన్ పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టాడు. కోహ్లీ వెనుదిరిగినా ఆఖరి వరకూ క్రీజులో నిలిచిన గిల్ భారత్‌కు 8





వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. వన్డే చరిత్రలో ఐదు సెంచరీలు నమోదైన మ్యాచ్‌లో భారీ విజయంతో మరో గేమ్ ఉండగానే టీమిండియా సిరీస్‌ను ఒడిసిపట్టింది.

**టాపార్డర్ శతకోత్సవం**

స్వదేశంలో వరసగా రెండో వన్డేలోనూ భారత బౌలర్లు తేలిపోయారు. గువాహటిలో వెస్టిండీస్ బ్యాటర్లను నిలువరించలేక భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భీకర ఫామ్ కొనసాగిస్తూ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్(101) వేగంతమైన సెంచరీతో దడ పుట్టించగా.. ఆపై కెప్టెన్ షాయ్ హోప్(104), అమిర్ జంగూ(114)లు సైతం ధనాధన్ ఆటతో సెంచరీలు సాధించారు. క్రీజునంటుకున్న ఈ జోడీ వికెట్ తీసే టీమిండియా బౌలర్ కరువవ్వగా విండీస్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ఈ ముగ్గురి వీరకొట్టుడుతో విండీస్ స్కోర్ 38 ఓవర్లకే మూడొందలు దాటింది. ఆఖర్లో రోస్టన్ ఛేజ్(29 నాటౌట్) మెరుపులతో పర్యాటక జట్టు శుభ్‌మన్ గిల్ సేన ముందు 406 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిలిపింది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఐర్లాండ్ ఆల్‌రౌండర్ వీడ్కోలు..!

ఐర్లాండ్ ఆల్‌రౌండర్ సిమి సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. భారత్ నుంచి వలస వెళ్లి ఐరిష్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సిమి.. 39 ఏళ్ల వయసులో రిటైర్మెంట్ ప్రకటించాడు. రెండేళ్ల క్రితం తీవ్ర అనారగ్యంతో బాధపడిన అతడు.. ఈమధ్యే పూర్తిగా కోలుకున్నాడు. కానీ, కుర్రాళ్ల నుంచి పోటీ ఎక్కువవ్వడం, వయసు పైబడడంతో పునరాగమనం అసాధ్యమని తెలిసి మంగళవారం హఠాత్తుగా ఆటకు అల్విదా చెప్పేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి ఐర్లాండ్ ఆటగాడు సిమి సింగ్ రిటైరయ్యాడు. భారత్ నుంచి 19 ఏళ్ల వయసులో ఆ దేశం వెళ్లిన సిమి.. క్రికెటర్‌గా రాణించాడు. 2017లో అరంగేట్రం చేసిన సిమి.. వీడ్కోలు మ్యాచ్ లేకుండానే తొమ్మిదేళ్ల కెరీర్‌ను ముగించాడు. నాలుగేళ్ల క్రితం టీ20 వరల్డ్‌కప్ ఆడిన ఆ ఆల్‌రౌండర్ 2021లో ఐసీసీ పురుషుల వన్డే జట్టులో చోటు సంపాదించాడు. 29 ఏళ్లకు డెబ్యూ



క్యాప్ అందుకొని న్యూజిలాండ్‌పై తొలి మ్యాచ్ ఆడిన సిమి.. ఐర్లాండ్ తరఫున 88 మ్యాచ్(35 వన్డేలు, 53 టీ20లు)లు ఆడాడు. బంతితో రాణించి 83 వికెట్లు తీసిన అతడు 2021లో దక్షిణాఫ్రికా అజేయ శతకం సాధించాడు. ఆ మ్యాచ్‌లో సఫారీలపై ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వన్డే సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా సిమి చరిత్ర సృష్టించాడు. క్రికెట్ కెరీర్ కొనసాగుతున్న సమయంలోనే సిమి సింగ్ అనారోగ్యానికి గురయ్యాడు. 2024లో అతడు కాలేయ మార్పిడి చేయించుకున్నాడు. ఇటీవలే పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం అతడికి 39 ఏళ్లు. దాంతో.. ఇక పునరాగమనం కష్టమే అనుకున్న సిమి వీడ్కోలు ప్రకటించాడు.

# స్పోర్ట్స్

## వన్డేల్లో రోహిత్ మరో ఘనత.. 12వేల పరుగులతో మూడో ర్యాంక్..!



భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరో ఘనత సాధించాడు. గువాహటి వన్డేల్లో అర్ధశతకంతో మెరిసిన హిట్‌మ్యాన్ వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధిచిన మూడో ఇండియన్‌గా రోహిత్ రికార్డు నెలకొల్పాడు. ఈ డాషింగ్ ఓపెనర్ 282 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. విరాట్ కోహ్లీ 242తో అతడి కంటే ముందున్నాడు. వచ్చే ఏడాది వరల్డ్‌కప్ ఆడడమే లక్ష్యంగా సాగుతున్న రోహిత్ శర్మ వన్డేల్లో కీలక మైలురాయిని అందుకున్నాడు. తన ఫామ్‌పై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ గువాహటి వన్డేలో అర్ధ శతకంతో కదం తొక్కిన రోహిత్ 12వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. వెస్టిండీస్ బౌలర్లను ఉతికేసి.. 73 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హిట్‌మ్యాన్ ఈ ఘనత సొంతం చేసుకున్నాడు. తద్వారా వన్డేల్లో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ అనంతరం అత్యధిక పరుగులు చేసిన మూడో భారతీయుడిగా రోహిత్ గుర్తింపు సాధించాడు. తిరువనంతపురంలో కోహ్లీ 15వేల పరుగుల వీరుడిగా అవతరించగా.. ఇప్పుడు రోహిత్ 12వేల రన్స్‌తో అభిమానులను అలరించాడు. ఇన్నింగ్స్‌ల పరంగా చూస్తే.. రోహిత్ 282 తీసుకోగా.. కోహ్లీ 242 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అధిగమించాడు. వన్డేల్లో పన్నెండు వేల రన్స్ కొట్టేందుకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్‌కు 300 ఇన్నింగ్స్‌లు, రికీ పాటింగ్(ఆస్ట్రేలియా)కు 314, కుమార సంగక్కర(శ్రీలంక)కు 336 ఇన్నింగ్స్‌లు పట్టింది.

## ఒకేసారి మూడు ఓటీటీల్లోకి 'అమీర్ లోగ్'




టాలీవుడ్‌లో సరికొత్త ప్రయోగాలతో వస్తున్న చిన్న చిత్రాలు ఓటీటీ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నాయి. పెద్దగా అంచనాలు లేకుండా, పూర్తిగా నూతన నటీనటులతో తెరకెక్కిన విభిన్నమైన కామెడీ డ్రామా సినిమా 'అమీర్ లోగ్'. రమణా రెడ్డి సోమ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం గత నెల 21వ తేదీన థియేటర్లలోకి వచ్చి నిశ్శబ్దంగా ప్రేక్షకులను పలకరించింది. అయితే ఆ సమయంలో సరైన ప్రమోషన్స్ లేకపోవడం, అదే సమయంలో రవితేజ 'ఇరుముడి' సినిమా ప్రభావం గట్టిగా ఉండటంతో ఈ చిత్రం థియేట్రికల్ రన్‌లో పెద్దగా బజ్ సృష్టించలేకపోయింది. చాలామంది ప్రేక్షకులకు ఈ సినిమా థియేటర్లలో రిలీజైన సంగతి కూడా తెలియదు. అయితే, ఈ చిన్న సినిమా ఇప్పుడు ఏకకాలంగా మూడు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలోకి అడుగుపెట్టి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఈ చిత్రం 'ఆహా', 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'సన్ నెక్ట్' ఓటీటీలలో స్ట్రీమింగ్‌కు అందుబాటులో ఉంది. కథ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లోని ఓ అందమైన బస్తీ నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. జీవితంపై ఎలాంటి పెద్ద లక్ష్యాలు లేకుండా, జులాయిగా తిరిగే ముగ్గురు ప్రాణ స్నేహితులు శ్రీను (వీజ హరి), ఫరూక్ (మనోజ్), మల్లేశ్ (శశిధర్) కథే ఈ చిత్రానికి ప్రధాన కేంద్రం. ఏ పనీ చేయకుండా తిరుగుతూ, తాగుతూ కాలం వెళ్లదీస్తున్న వీరికి, అదే బస్తీకి చెందిన నజీర్ (సాయియోగి)తో క్రికెట్ విషయంలో తీవ్రమైన గొడవ జరుగుతుంది.



## 13 ఏండ్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన రాజ్‌కుమార్ రావు మాస్టర్ పీస్ 'షాహిద్'..

బాలీవుడ్ ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ రావు కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన 'షాహిద్' సినిమా ఎట్టకేలకు డిజిటల్ స్క్రీన్‌పై సందడి చేయడానికి సిద్ధమైంది. దర్శకుడు హన్సల్ మెహతా తెరకెక్కించిన ఈ బయోగ్రాఫికల్ డ్రామా చిత్రం, థియేటర్లలో విడుదలైన సుమారు 13 సంవత్సరాల తర్వాత ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. ప్రస్తుతం ఈ చిత్రం హిందీ భాషలో స్ట్రీమింగ్ అవుతుంది. మానవ హక్కుల కోసం పోరాడిన ప్రముఖ న్యాయవాది షాహిద్ అజ్మీ నిజ జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముంబైలో ఉగ్రవాద ఆరోపణలు ఎదుర్కొంటూ తప్పుడు కేసుల్లో ఇరుక్కున్న నిరుపేదలకు, అమాయకులకు అండగా నిలిచి షాహిద్ చేసిన న్యాయపోరాటం సినిమా ప్రధాన కథాంశంగా సాగుతుంది. సమాజంలో చట్టపరమైన అన్యాయాలను ఎత్తిచూపుతూ సాగిన ఈ కథ ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. సమాజం కోసం పోరాడుతూ 2010లో షాహిద్ అజ్మీ దారుణ హత్యకు గురయ్యారు. ఆయన జీవితంలోని కీలక ఘట్టాలను దర్శకుడు హన్సల్ మెహతా ఎంతో సహజంగా, హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించారు. ఈ చిత్రంలో తన అద్భుతమైన నటనతో రాజ్‌కుమార్ రావు ప్రాణం పోశారు. సినిమా విడుదలైన సమయంలోనే విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకోవడంతో పాటు పలు పురస్కారాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు దక్కాయి. దర్శకుడు హన్సల్ మెహతా 'ఉత్తమ దర్శకుడిగా', హీరో రాజ్‌కుమార్ రావు 'ఉత్తమ నటుడిగా' జాతీయ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత ఓటీటీ బాట పట్టిన ఈ క్లాసిక్ చిత్రాన్ని ఇంటెన్స్ డ్రామాలు ఇష్టపడే ప్రేక్షకులు తప్పకుండా చూడాలని సినీ విశ్లేషకులు సూచిస్తున్నారు.













## ఈ వారం థియేటర్లలో సినిమాల జాతర.. ఏకంగా 10 చిత్రాలు విడుదల

సాధారణంగా ప్రతి వారం రెండు, మూడు సినిమాలు థియేటర్లలోకి రావడం సహజం. కొన్ని వారాల్లో నాలుగైదు చిత్రాలు విడుదలైనా అది పెద్ద విషయంగా అనిపించదు. కానీ ఈసారి మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. అక్టోబర్ 1, 2 తేదీల్లో కలిపి దాదాపు పది సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఇన్ని చిత్రాలు విడుదలవుతున్నప్పటికీ.. వాటిలో చాలా సినిమాల గురించి ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవడం గమనార్హం. ప్రమోషన్ల విషయంలోనూ పలువురు హీరోలు, చిత్రబృందాలు వెనుకబడినట్టే కనిపిస్తున్నాయి.

**అక్టోబర్ 1న 'సంచారి'**

మలయాళ స్టార్ నివిన్ పౌలి, తమిళ నటుడు సూరి కలిసి నటించిన చిత్రం 'సంచారి'. మలయాళంలో రూపొందిన ఈ సినిమాను తెలుగులో డబ్బింగ్ చేసి అక్టోబర్ 1న విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకు మాత్రం ఇప్పటివరకు పెద్దగా ప్రమోషన్స్ కనిపించలేదు.

**'సబ్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్'కు ప్రచారం కరువు**

ఆది సాయికుమార్ ఇటీవల 'శంబాలా' సినిమాతో మంచి విజయాన్ని అందుకుని ఫామ్‌లోకి వచ్చారు. ఆయన హీరోగా నటించిన 'సబ్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్' అక్టోబర్ 2న విడుదల కానుంది. అయితే సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్నా.. పెద్దగా ప్రచారం జరగడం లేదు. దీంతో ఈ సినిమా విడుదలవుతున్న విషయం చాలామంది ప్రేక్షకులకు తెలియని పరిస్థితి నెలకొంది.

**సందీప్ కిషన్ 'సిగ్మా'పై కొంత ఆసక్తి**

సందీప్ కిషన్ హీరోగా నటించిన 'సిగ్మా' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు దర్శకత్వం వహించిన చిత్రంగా ఈ సినిమాపై కొంత ఆసక్తి ఏర్పడింది. తమిళంతో పాటు తెలుగులోనూ ఒకేసారి విడుదల చేస్తున్నారు. మిగతా చిత్రాలతో పోలిస్తే ఈ సినిమాకు కొంత బజ్ కనిపిస్తోంది.

**ఎన్టీఆర్ రాకతో 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'కు హైప్**

ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' కూడా అక్టోబర్ 2న విడుదల కానుంది. ఈ చిత్రానికి రాజమౌళి తనయుడు ఎస్.ఎస్. కార్తికేయ నిర్మాతగా వ్యవహరించారు. విడుదలకు ముందు ఈ సినిమాపై పెద్దగా చర్చ లేకపోయినా.. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ హాజరు కావడంతో ఒక్కసారిగా సినిమాపై ఆసక్తి పెరిగింది.

**'తత్త్వం'తో దినేష్ తేజ్**

దినేష్ తేజ్, దశ్విక జంటగా నటించిన థ్రిల్లర్ చిత్రం 'తత్త్వం' కూడా అక్టోబర్ 2న విడుదలవుతోంది. సినిమాపై ఇప్పటివరకు భారీ అంచనాలు లేకపోయినా.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మాత్రం మంచి స్పందన వచ్చింది. థ్రిల్లర్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రం థియేటర్లలో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

**'తెల్లకాగితం'కు వివాదమే ప్రచారంగా మారిందా?**

'కోర్ట్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న హర్ష్ రోషన్, కొత్త నటి నక్షత్ర జంటగా నటించిన చిత్రం 'తెల్లకాగితం'. ఇంటర్ విద్యార్థుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా కూడా అక్టోబర్ 2నే విడుదల కానుంది. సినిమాలోని పాటలకు కొంత స్పందన వచ్చినప్పటికీ.. సినిమాకు ఆశించిన స్థాయిలో బజ్ రాలేదు. ఈ క్రమంలో చిత్రానికి సంబంధించిన ఓ రొమాంటిక్ సన్నివేశం బయటకు రావడం చర్చకు దారితీసింది.

**కీర్తి సురేష్ 'దోరతీ'**

కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన తమిళ చిత్రం 'దోరతీ' కూడా ఈ వారం తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎల్‌జీబీటీక్యూ నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమా తమిళనాడులో విడుదల సమయంలో వివాదాలను ఎదుర్కొంది. ఇప్పుడు తెలుగులో విడుదలవుతున్నప్పటికీ.. ఇక్కడ పెద్దగా ప్రమోషన్స్ లేకపోవడం సినిమాపై ఆసక్తిని పరిమితం చేస్తోంది.

**'అనకాపల్లి' మరోసారి రిలీజ్**

సంధ్య, విక్రమ్ సహిదేవ్ జంటగా నటించిన 'అనకాపల్లి' సినిమా కూడా అక్టోబర్ 2న విడుదల కానుంది. త్రినాథ్ రావు నక్కిన నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా గతంలో విడుదల కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో కేవలం అనకాపల్లిలో మాత్రమే ప్రదర్శించి, ఇతర ప్రాంతాల్లో విడుదలను నిలిపివేశారు. ఇప్పుడు మరోసారి థియేటర్లలోకి తీసుకొస్తున్నారు.

**కన్నడ హిట్ 'ప్రేమనే ఊరిలో'**

కన్నడలో విజయం సాధించిన 'ప్రేమనే ఊరిలో' సినిమాను కూడా తెలుగులోకి తీసుకొచ్చి అక్టోబర్ 2న విడుదల చేస్తున్నారు. అయితే కన్నడలో సక్సెస్ అయినప్పటికీ.. తెలుగు వెర్షన్‌కు మాత్రం ఇప్పటివరకు పెద్దగా ప్రచారం దక్కలేదు.

**తెలుగు డబ్బింగ్ లేకపోయినా 'దృశ్యం: ది కన్ఫ్యూజన్'**

అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన హిందీ చిత్రం 'దృశ్యం: ది కన్ఫ్యూజన్' కూడా అక్టోబర్ 2న విడుదల కానుంది. తెలుగు డబ్బింగ్ వెర్షన్ లేకపోయినా తెలుగు రాష్ట్రాల్లో హిందీ వెర్షన్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు ఇతర చిత్రాలతో పోలిస్తే ఇప్పటికే ఉన్న ఫ్రాంచైజీ కారణంగా ప్రేక్షకుల్లో కొంత పరిచయం ఉంది.

**ఇన్ని సినిమాల్లో ఎన్ని నిలుస్తాయో?**

మొత్తంగా అక్టోబర్ 1, 2 తేదీల్లో దాదాపు పది సినిమాలు థియేటర్లలోకి వస్తున్నాయి. పెద్ద హీరోల సినిమాలు లేని ఈ వారంలో.. కొన్ని చిత్రాలకు మాత్రమే చెప్పుకోదగ్గ బజ్ కనిపిస్తోంది. మరికొన్ని సినిమాలు కనీస ప్రచారం లేకుండానే ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయితే సినిమా బాగుంటే ప్రచారంతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరించే అవకాశమూ ఉంటుంది. అందుకే ఈ పది చిత్రాల్లో ఏ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందో, బాక్సాఫీస్ వద్ద ఏ చిత్రం నిలబడుతుందో చూడాలి.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512